జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 70 | హైదరాబాద్, డిసెంబర్ 29 మంగళవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## తొలి డ్రైవర్ రహిత మెట్రో రైలుకు

# మోదీ పచ్చ చెండా

న్యూఢిల్లీ,డిసెంబర్ 28, ప్రజాపాలన : దేశంలో మొదటి డ్రైవర్ రహిత మెట్రో రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఢిల్లీ మెట్రో కారిడార్‌లోని మెజెంటా లైన్‌లో డ్రైవర్ రహిత రైలును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేశారు. దీంతోపాటు నేషనల్ మొబిలిటీ కార్డును (ఎన్‌సీఎంసీ) కూడా ప్రారంభించారు. అనంతరం పీఎం మోదీ మాట్లాడుతూ నగరీకరణ సవాల్‌గా కాకుండా అవసరంగా భావిస్తున్నామని చెప్పారు. ఢిల్లీ.. 130 కోట్లకుపైగా జనాభా కలిగిన, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటైన, వ్యూహాత్మక శక్తిగా ఎదుగుతున్న దేశానికి రాజధానిగా ఉన్నది. ఈ ప్రతిష్ఠ ఇక్కడ ప్రతిబింబించాలని చెప్పారు. మనందరం కలిసి పనిచేస్తే ప్రజల జీవితాలు మెరుగుపడుతాయని, నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ మెట్రో కారిడార్‌లోని మెజెంటా లైన్‌లో జనక్‌పురి వెస్ట్–బొటానికల్ గార్డెన్‌లో మొత్తం 37 కిలోమీటర్ల మేర ఈ రైలు నడువనుంది. 2021 మధ్యనాటికి ఢిల్లీ మెట్రోలోని 57



కిలోమీటర్ల పింక్ లైన్‌లో కూడా ఈ సర్వీసులు ప్రారంభం కానున్నాయి. డ్రైవర్ లేకుండా నడిచే రైళ్లు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 7 శాతం మాత్రమే ఉన్నాయి.

# రైతులను చర్చలకు పిలిచిన కేంద్రం



న్యూఢిల్లీ,డిసెంబర్ 28, ప్రజాపాలన : వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న రైతులను కేంద్ర ప్రభుత్వం చర్చలకు పలిచింది. ఈ నెల 30న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో మద్యాహ్నం రెండు గంటలకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం ప్రభుత్వం పేర్కొంది. ఈ విషయమై రైతులకు ఓ లేఖ రాసింది. ఆ లేఖలో చర్చలకు సంబంధించిన మరిన్ని వివరాలను కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నిరసనలో ఉన్న వివిధ రైతు సంఘాల నేతలను ప్రస్తావిస్తూ ఈ లేఖను విడుదల చేశారు. ఈ నెల 26వ తేదీన రైతు సంఘాలు పంపిన ఈమెయిల్‌ను ప్రస్తావించిన కేంద్ర ప్రభుత్వం.. రైతులతో చర్చలు జరిపేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. గతంలో జరిగిన చర్చలను లేఖలో ప్రస్తావిస్తూనే మరోసారి రైతులతో చర్చలు జరిపేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు. ఈ చర్చల్లో మూడు వ్యవసాయ చట్టాలతో పాటు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ), వ్యవసాయ అనుబంధ ఇతర అంశాలపై విస్తృత చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. "మేం చేస్తున్న ఈ అభ్యర్థనను దయచేసి వినండి.. డిసెంబర్ 30న మద్యాహ్నం 2 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర మంత్రి ఆధ్వర్యంలోని బృందంతో సమావేశం కావాల్సిందిగా రైతులను కోరుతున్నాం" అని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు.

# ఒకే గొడుగు కిందకు జలవనరుల శాఖ



### జలవనరుల శాఖ పునర్‌వ్యవస్థీకరణ
### ఒకే గొడుగు కిందకు నీటిపారుదల విభాగాలు
### రాష్ట్రంలో 19 జలవనరుల ప్రాదేశిక ప్రాంతాలు

హైదరాబాద్,డిసెంబర్ 28, ప్రజాపాలన : తెలంగాణ నీటిపారుదల రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జలవనరుల శాఖను పునర్వ్యవస్థీకరించింది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు సోమవారం ప్రగతిభవన్ లో జలవనరుల శాఖకు చెందిన ముఖ్య అధికారులతో సమావేశమై రాష్ట్రంలో జలవనరుల శాఖ స్వరూపాన్ని ఖరారు చేశారు. భారీ, మధ్య, చిన్నతరహా నీటిపారుదల విభాగాలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తేవడంతోపాటు, ఒకే ప్రాంతంలో ఉన్న అన్నిరకాల జలవనరుల శాఖ వ్యవహారాలను ఒకే అధికారి పర్యవేక్షించేలా మార్పులు చేశారు. దీనికి అనుగుణంగా ఉన్నతాధికారుల పోస్టుల సంఖ్యను కూడా పెంచారు. రాష్ట్రం మొత్తాన్ని 19 జలవనరుల ప్రాదేశిక ప్రాంతాలుగా గుర్తించి, ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కో సీఈని పర్యవేక్షణాధికారిగా నియమించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్, రామగుండం, వరంగల్, ములుగు, సంగారెడ్డి, గజ్వేల్, నల్లగొండ, సూర్యాపేట, వనపర్తి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, హైదరాబాద్, కొత్తగూడెం, ఖమ్మం జలవనరుల ప్రాదేశిక ప్రాంతాలు ఉంటాయి.

ఆరుగురు ఈఎన్సీలను నియమించి వారికి కూడా బాధ్యతలు పంచాలని సమావేశంలో నిర్ణయించారు. జనరల్, అడ్మినిస్ట్రేషన్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగాలకు ప్రత్యేకంగా ఈఎన్సీలు ఉంటారు. ప్రాదేశిక సీఈల స్థానంలో కూడా ముగ్గురు సీనియర్ అధికారులకు ఈఎన్సీ క్యాడర్‌లో బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ముగ్గురు ఈఎన్సీలు ఉంటే కొత్తగా మరో మూడు మిగతా 3లో..

## ప్రభుత్వ నిర్ణయం వెనుక కుట్ర:బండి సంజయ్



హైదరాబాద్,డిసెంబర్ 28, ప్రజాపాలన : ధాన్యం కొనుగోలు కేంద్రాలను తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వెనుక కుట్ర దాగి ఉందని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. సాగు చట్టాలపై సీఎం కేసీఆర్ యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కొంత అయోమయం సృష్టించేందుకు.. ప్రజల దృష్టిని మరల్చేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు.

రైతు వేదికలను కొనుగోలు కేంద్రాలుగా మార్చాలని ఆయన సూచించారు. పంట కొనుగోళ్లతో రూ. 7,500 కోట్ల నష్టం వచ్చిందని చెబుతున్న సీఎం.. అందుకు గల కారణాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ చట్టాలపై అవగాహన పెంచుకోవడానికి సీఎంకు చాలా సమయం పట్టిందని ఈ సందర్భంగా సంజయ్ ఎద్దేవా చేశారు.

# మోదీ ముందు మోకరిల్లిన కేసీఆర్

బలౌదామా... బతుకుదామా? మనం నడ్డి విరగ్గొంటించుకుందామా? తిరగడదామా... ఖమ్మం రైతు కవాతులో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వేసిన ప్రశ్నలు.. తూటాలా పేలాయి.. కేసీఆర్ పై చేసిన ఏక వచన ప్రయోగం కూడా.. కవాతులో పాల్గొన్న రైతులను ఉత్తేజ పరచాయి. ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు కవాతుపై పూర్తి విశ్లేషణ....

### నిర్భంధ వ్యవసాయంపై వెనక్కి తగ్గిన కేసీఆర్
### రైతుల విజయంగా అభివర్ణించిన కాంగ్రెస్
### మోడీ కబడ్దార్... కేసీఆర్ నడ్డి విరగ్గొడతాం
### మోడీ, కేసీఆర్ పై నిప్పులు చెరిగిన సీఎల్పీ నేత భట్టి
### వేల సంఖ్యలో కవాతులో పాల్గొన్న కార్యకర్తలు
### వందల సంఖ్యలో బైకులు
### ఎటు చూసినా తిరంగా రెపరెపలు
### పెవిలియన్ గ్రౌండ్ నుంచి ధర్నా చౌక్ దాకా కవాతు
### కాంగ్రెస్ తో కలిసి నడిచిన వామపక్షాలు
### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు

మధిర, డిసెంబర్ 28, ప్రజాపాలన :సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు కవాతు ఖమ్మం పట్టణంలో కదం తొక్కింది. పట్టణంలో ఎటు చూసినా తిరంగా జెండా రెపరెపలాడింది. వేలాదిమంది కార్యకర్తలు, నాయకులు, మిత్రపక్షాల నేతలు.. రైతులు స్వచ్ఛందంగా ఈ కవాతులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీఎల్పీ నేత భట్టి నిప్పులు చెరిగారు. ఒక దశలో ఆయన మాటల తూటాలు పేల్చారు. భట్టి విక్రమార్క ప్రసంగిస్తున్నంత సేపు.. కార్యకర్తలు, రైతులు చప్పట్లు, విజిల్స్ తో మోత మోగించారు. ముఖ్యంగా కేసీఆర్ పై ....నువ్వెవడ్రా.... అని మాట్లాడిన సమయంలో రైతుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. ఈ ధర్నాలో భట్టి విక్రమార్క మల్లుతో పాటు, రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు కత్తి వెంకట స్వామి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావీద్, మిగతా 2లో..





# మైనార్టీ నిరుద్యోగ యువతులకు టైలరింగ్ శిక్షణ

## తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన): వెల్గటూర్ మండలంలోని రాజారామ్ పల్లి ఎస్. ఆర్ గార్డెన్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని నిరుద్యోగ మైనార్టీ యువతులకు టైలరింగ్ మూడు నెలల శిక్షణ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ఒక్కొక్క మైనారిటీ మహిళలకు 15 వేల రూపాయల ఖర్చుతో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీ యువతులకు సొంతగా వారి కాళ్లపై వారు నిలబడేలా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనె ఉద్దేశంతోనే 150 సీట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇట్టి టైలరింగ్ శిక్షణ పొందెవారికి మూడు నెలల శిక్షణ పొందాల్సి ఉంటుంది అని మంత్రి తెలిపారు. శిక్షణ పొందుతున్న యువతులు 90 శాతం హాజరు కలిగి ఉన్నవారికి నాలుగు వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ పాటు, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ అందిస్తున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ కూనమాల లక్ష్మీ లింగయ్య, వైస్ ఎం.పీ.పీ ముస్కు కవితా దేవేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డీ రియాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎలేటి కృష్ణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జిల్లా శేఖర్, ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్, సర్పంచులు, ఎం.పీ.టీ.సీ.లు, జగిత్యాల జిల్లా మైనార్టీ అధికారి



డి.సుందర వరదరాజన్, మండల అభివృద్ధి అధికారి సంజీవరావు, ఏ.పీ.ఎం చంద్రకళ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు మైనార్టీ యువతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దెల శివ కుమార్ నేతృత్వంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజు జన్మదినం సందర్భంగా ఘనమైన సత్కారం అభినందన

**డాక్టర్ నాగరాజు మంచితనం మానవత్వం కలబోసిన దేవతా రూపం మద్దెల శివ కుమార్**

కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 (ప్రజాపాలన) :వైద్య రంగం వ్యాపార దృక్పథంతో కమర్షియల్ గా నడుస్తున్న ఈ రోజుల్లో పేదా సాదా బీదా బిక్కీ మంచి చెడులను చూస్తూ అందరినీ ఆదరిస్తూ రోగులను కన్నబిడ్డల్లా గా ప్రేమిస్తూ మంచితనం మానవత్వం మూర్తీభవించి వైద్యరంగంలో మానవీయ కోణాన్ని చూపుతున్న గొప్ప డాక్టర్ డాక్టర్లలో దేవుడు డాక్టర్ నాగరాజు గారు అని అభ్యుదయ కళా సేవ సమితి జిల్లా అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత కవి సినీ గీతరచయిత గాయకులు సమాజసేవకులు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు 28 12 2020 నాడు ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజు గారి జన్మదినం సందర్భంగా మద్దెల తన బృందంతో గాయత్రి హాస్పిటల్ కి వెళ్లి పూలమాలలు శాలువాలతో డాక్టర్ నాగరాజు ను ఘనంగా సత్కరించి రాజ తలపాగాను సమర్పించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ డాక్టర్ నాగరాజు గారు ఉదయం ఎనిమిది గంటలకు మొట్ట మొదటి పేషెంట్ ను ఏ విధమైన ప్రేమ ఆదరణ చిరునవ్వులతో చికిత్స చేస్తారో రాత్రి 11 గంటలకు చిట్టచివరి పేషంట్ల ను కూడా అదే ప్రేమ ఆదరణ చిరునవ్వులతో చికిత్స చేస్తారని డాక్టర్ నాగరాజు గారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మద్దెల పిలుపునిస్తూ

మనసున్న మహారాజు<br>
మానవత్వం మూర్తీభవించిన యువరాజు<br>
విప్లవ వీరుడు అల్లూరి వంశపు క్షత్రియ రాజు<br>
డాక్టర్లలో దేవుడు మా అభిమాన నాగరాజు<br>
అని కవితాత్మకంగా హర్ష ధ్వానాల మధ్య అభివర్ణించారు

ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో మద్దెల తో బాటు సంఘ సభ్యులు ప్రధాన కార్యదర్శి అపర బాలు సింగర్ ఆఫ్ సింగరేణి అల్లి శంకర్ బొమ్మిడి మల్లికార్జున్ అంతోటి పాల్ నక్క సృజన కృపా వేణి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

**కళాభివందనా లతో**<br>
**మద్దెల శివ కుమార్**<br>
**జాతీయ అవార్డు గ్రహీత**<br>
**అభ్యుదయ కళా సేవ సమితి జిల్లా అధ్యక్షులు**<br>
**తెలంగాణ బాలోత్సవ్ వ్యవస్థాపక కన్వీనర్**



# మన నైపుణ్యం మన అభివృద్ధి

**శిక్షణ పొంది ఉద్యోగం సాధించండి ప్రగతి పథంలో నడవండి**<br>
**తల్లిదండ్రులకు మీ కుటుంబానికి భరోసా**<br>
**జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి**<br>
**తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



వెల్గటూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన) : మన నైపుణ్యం మన అభివృద్ధి శిక్షణ పొంది ఉద్యోగం సాధించండి ప్రగతి పథంలో నడవండి తల్లిదండ్రులకు కుటుంబానికి భరోసా ఇవ్వండి జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి అని తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం రోజు రాజరంపల్లి ఎస్.ఆర్ గార్డెన్ లో జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించి మంత్రి అన్నారు. మండలంలోని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య అభివృద్ధి మరియు జాబ్ మేళా ట్రైనింగ్ అవగాహన సదస్సు మండలం రాజారాం పల్లి ఎస్.ఆర్ గార్డెన్ లో మంగళవారం రోజు ఉదయం అం 9 గంటల నుండి పెగడపల్లి, వెల్గటూర్, ధర్మారం మండలల పరిధిలోని అన్ని వర్గాలకు చెందిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మంచి ఉద్దేశంతో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు జగిత్యాల జిల్లా ఎస్.సి కార్పొరేషన్ అధికారి లక్ష్మీనారాయణ, మండల అభివృద్ధి అధికారి సంజీవరావు ఆధ్వర్యములో ఏ.పీ.ఎం చంద్రకళ,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, జాబ్ మేళా కు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు ఎలక్ట్రాన్, డాటా ప్రో, జాగృతి, న్యాక్, టి.ఎస్. ఆర్.టి సి, ఐ.టి.ఐ, ఎం.ఎస్.ఐ.సి మొదలగు సంస్థలు జాబ్ మేళా లో పాల్గొననున్నాయి. ఇట్టి జాబ్ మేళా కు అర్హత 5 వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువతి యువకులు పాల్గొని మీరు ఆసక్తి గల రంగాన్ని ఎంచుకొని జీవితములో సుస్థిరత పొందడానికి మంత్రి ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జాబ్ మేళా లలో అర్హత పొందిన యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ సౌకర్యం ఉందని అదే విధంగా శిక్షణ పొంది ప్రముఖ కంపెనీలలో ఉద్యోగం పొందడాని కి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. జాబ్ మేళా కు వచ్చే వారి సౌకర్యార్థం భోజన వసతి ఏర్పాటు చేశారు.

## 16న ఎమ్మార్పీఎస్ సమావేశం విజయవంతం చేయండి



జగిత్యాల, డిసెంబర్ 28 (ప్రజాపాలన): ఒంగోలులో తీసుకున్న నిర్ణయాన్ని అమలు పరచాలని జనవరి 16వ తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంఆర్పిఎస్ సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మందకృష్ణ మాదిగ వస్తున్నారని కావున విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము. ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కన్వీనర్ దుమాల గంగారం ఆధ్వర్యంలోవర్గీకరణ సాధనకై గత 26 సంవత్సరాల పోరాటం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మాదిగ మాదిగ ఉపకులాలు చేస్తున్న ధర్మయుద్ధమేనని ధర్మయుద్ధాన్ని గెలిపించడానికి గ్రామ గ్రామాన మాదిగ మాదిగ ఉపకులాలు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాంధర్మయుద్ధపోరాటం విజయం అంచున ఉన్నదని స్వార్థపరులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కల్పించినా జాతి యావత్తు గెలుపుకు సిద్దంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండపల్లి రాజన్న పడిగెల మల్లయ్య బెజ్జంకి సతీష్ దుమల పెద్ద గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలి

**ఎమ్మెల్యేను కలిసిన కుంగ్ఫు పోటీ విజేతలు**



షావొలిన్ టైగర్స్ కుంగ్ఫు ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించిన ఫస్ట్ ఆసియన్ ఆన్లైన్ ఈ- కాట ఛాంపియన్షిప్ పోటీల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన 15 మంది క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు పి.కామేశ్వర రావు, బ్లాక్ బెల్ట్ 5%ప్త% డిగ్రీ గ్రాండ్ మాస్టర్ (బ్లాక్ కాట్ కమాండో) కోచ్ ఆధ్వర్యంలో వారు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గారిని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారిని అభినందించారు. భవిష్యత్తులో రాణించి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు సోమేష్ యాదవ్, నాయకులు కుంటి మల్లేష్, ముకుందం పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ 3 ఎకరాల భూమిని కేటాయించాలి

బీరుపూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన):బీజేపీ మండల అధ్యక్షుడు సీపతి రమేష్ ఆధ్వర్యంలో దళిత మోర్చా అధ్యక్షుడు నారపాక ప్రభాకర్ మరియు బహుజన కార్యకర్తలు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించిన అనంతరం తహశీల్దార్ నాగార్జున కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేయింది చాలని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి దళితులకు ఇచ్చిన మాట ప్రకారము ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి కేటాయించాలని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో బహుజన నాయకులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి కృషి

**బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ) : మహిళలు పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో రాణిస్తున్నారని బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష తెలిపారు. సోమవారం ఆమె ప్రజాపాలన జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ పట్టణ పరిధిలో బిజెపి జెండా గడపగడపకు చేరువయ్యేలా కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. పురుషులకు ధీటుగా కృషి చేసే విధంగా మహిళలలో చైతన్యం కలిగించేందుకు కృషి చేస్తాను అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి మహిళకు అవగాహన కల్పిస్తానన్నారు. నా పై నమ్మకం ఉంచి నాకు మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠకు అహర్నిశలు పని చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తాను అన్నారు. ఆత్మనిర్భర్ కింద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడుతానని పేర్కొన్నారు. లఘు పరిశ్రమల పట్ల అవగాహన కల్పించి కుటుంబానికి ఆసరాగా నిలిచే విధంగా సహకరిస్తానని భరోసా కల్పించారు.

## సీఎం కేసీఆర్ 3 ఎకరాల భూమిని కేటాయించాలి

బీరుపూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన): బీజేపీ మండల అధ్యక్షుడు సీపతి రమేష్ ఆధ్వర్యంలో దళిత మోర్చా అధ్యక్షుడు నారపాక ప్రభాకర్ మరియు బహుజన కార్యకర్తలు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించిన అనంతరం తహశీల్దార్ నాగార్జున కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేయింది చాలని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి దళితులకు ఇచ్చిన మాట ప్రకారము ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి కేటాయించాలని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో బహుజన నాయకులు పాల్గొన్నారు.



## మహిళల సమస్యల పరిష్కారానికి కృషి

**బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ) : మహిళలు పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో రాణిస్తున్నారని బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష తెలిపారు. సోమవారం ఆమె ప్రజాపాలన జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ పట్టణ పరిధిలో బిజెపి జెండా గడపగడపకు చేరువయ్యేలా కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. పురుషులకు ధీటుగా కృషి చేసే విధంగా మహిళలలో చైతన్యం కలిగించేందుకు కృషి చేస్తాను అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి మహిళకు అవగాహన కల్పిస్తానన్నారు. నా పై నమ్మకం ఉంచి నాకు మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠకు అహర్నిశలు పని చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సమస్యలను మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తాను అన్నారు. ఆత్మనిర్భర్ కింద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడుతానని పేర్కొన్నారు. లఘు పరిశ్రమల పట్ల అవగాహన కల్పించి కుటుంబానికి ఆసరాగా నిలిచే విధంగా సహకరిస్తానని భరోసా కల్పించారు.

# మోదీ ముందు మోకరిల్లిన కేసీఆర్

**(మొదటి పేజీ తరువాయి)**

మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు, వామపక్ష నాయకులు పోటు ప్రసాద్, సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీర భద్రం, జెడ్పీటీసీలు ప్రవీణ్ నాయక్, బెల్లం శ్రీనివాస్, సుధీర్ బాబు, కిసాన్ కాంగ్రెస్ శేఖర్ గౌడ్, కార్పొరేటర్ వద్దేపల్లి నరసింహారావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, దీపక్ చౌదరి, బాలగంగాధర్ తిలక్, స్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇప్పుడున్న సమస్య చాలా గంభీరమైందని అన్నారు. ఈ దేశ ఆర్థిక పరిస్థితికి వెన్నుముకైన వ్యవసాయ రంగం అత్యంత క్లిష్టపరిస్థితుల్లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ జై జవాన్.. జై కిసాన్ అంటూ దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 136 ఏళ్ల కిందట ఈ రోజు ఆవిర్భవించి.. దేశానికి స్వతంత్రం తెచ్చిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్వతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ.. రైతులు, వ్యవసాయం బాగుండాలని గ్రీన్ రెవల్యూషన్ తీసుకువచ్చిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం నాడు కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. దేశానికి వెన్నుముకలాంటి రైతును నేడు ఇబ్బంది పెట్టేలా మోడీ సర్కార్ ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటను రైతులు జీవితాలను ప్రధానమంత్రి మోడీ, గుజరాతీ వ్యాపారస్థుల చేతుల్లో పెడుతున్నారని మండి పడ్డారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. వ్యవసాయం మొత్తం అంబానీ, అదానీ చేతుల్లోకి వెళితే.. రైతులు నడ్డివిరిగి.. చివరకు ఈ దేశం కూలిపోతుందన్నారు. ఈ సందర్భంగా ఖబడ్దార్ నరేంద్ర మోదీ అని భట్టి విక్రమార్క అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ.. కాంగ్రెస్ పార్టీ మరో 18 పార్టీలను కలుపుకుని.. పార్లమెంట్ లో నిలదీసిందని అన్నారు. దేశంలోని వ్యవసాయ రంగాన్ని మోదీ వ్యాపారస్తుల చేతుల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగురోజులు కాకముందే తోకముడిచి ఢిల్లీవెళ్లి.. నరేంద్ర మోదీ ముందు మోకరిల్లారని అన్నారు. అయ్యా.. నీకు దండం పెడతా.. నీకు వ్యతిరేకంగా నేనేం చేయను అని మోదీముందుకు మోకరిల్లారని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతులు పండించిన పంటను మేము కొనం.. గత ఏడాది కంటే రూ. 7500 కోట్లు నష్టం వచ్చింది.. మేము నిర్భంధ వ్యవసాయాన్ని వెనక్కు తీసుకుంటున్నాం... అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క నిప్పులు చెరిగారు. సిగ్గు, బుద్ధిలేని ఈ కేసీఆర్ కు కాంగ్రెస్ పార్టీ మొదటనుంచీ చెబుతున్నా.. వినడం లేదని ఆగ్రహంగా అన్నారు. నిర్భంధ వ్యవసాయాన్ని కేసీఆర్ వెనక్కు తీసుకోవడం రైతుల విజయంగా భట్టి అభివర్ణించారు.



ఇదిలావుండగా.. పంటను కొనను అసలు నువ్వెవడ్రా.. అని కేసీఆర్ పై బట్టి మాటలు తూటాలు పేల్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదే రైతులను రక్షించడానికి..అని చెప్పారు. ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు పంటను కొనడానికి ఒక బాధ్యతగా తీసుకున్నాయని ఆయన చెప్పారు. అంతేకాక మినిమం సపోర్ట్ ప్రైస్ పేరుతో దళారుల నుంచి రైతులను ప్రభుత్వాలు ఆదుకున్నాయని చెప్పారు.

## వ్యక్తి ఆత్మహత్య



వలిగొండ ప్రజాపాలన :ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పులిగిల్ల గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన బొడ్డు స్వామి 40 సంవత్సరాలు అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన కొమ్మిడి మోహన్ రెడ్డి అనే రైతు వద్ద ఎనిమిది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు.ఆ భూమిలో స్వామి పత్తి సాగు చేయగా పంట దిగుబడి రాకపోవడంతో చేసిన అప్పులు ఎక్కువై మనస్థాపానికి గురై సోమవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో పొలం వద్ద పశువుల పాకలో దులానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని భార్య శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

## బాలుడు అదృశ్యం



వలిగొండ ప్రజాపాలన : మండలంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన దుబ్బ నర్సింహ కుమారుడు దుబ్బ మనోజ్ కుమార్ (16)వ్యవసాయ పొలం వద్దకు తన తల్లి ప్రేమలతను ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని పత్తి చేను వద్దకు డిసెంబర్ 26 ఉదయం 11:30 ఈ సమయంలో వదిలిపెట్టి ఇంటికి తిరిగి వచ్చాడు.మధ్యాహ్నం 2 గంటల సమయంలో తల్లి ఇంటికి వెళ్లి చూడగా బాలుడు కనిపించకుండా అదృశ్యమై పోయాడు.సోమవారం తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వలిగొండ ప్రజాపాలన మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ 136 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణి చేసి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసింది,అనునిత్యం బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని వరుణ్,భువనగిరి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాపోలు మణి రామ్,యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ సయ్యద్,రాపోలు శ్రీనివాస్,దేశపాక సుదర్శన్,హామీద్,వెంకటేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు వినతిపత్రం అందజేత



వలిగొండ ప్రజాపాలన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సర్వీసును క్రమబద్ధీకరించి పే స్కేల్ కల్పించాలని మండల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో గీతారెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గత రెండేండ్లుగా అతి తక్కువ వేతనంతో పని చేస్తూ గ్రామాలభివృద్ధికి కృషి చేస్తున్నామని,తమ శ్రమను గుర్తించి రెగ్యులర్ పే స్కేల్ కల్పించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేందర్,సురేష్,శివ,మున్సేన్,చంద్రమౌళి,సాయిరాం,వెంకటేష్,స్నేహలత,శృతి,జలందర్ రెడ్డి,లింగస్వామి,సుప్రియ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తహాశీల్దార్ కు వినతి



వలిగొండ ప్రజాపాలన మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ నాగలక్ష్మికి మండల బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు దళితులకు 3 ఎకరాల వ్యవసాయ భూమి,పేదలకు డబుల్ బెడ్రుములు ఇస్తామని అన్నారు.వెంటనే హామీలు నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్,జిల్లా ఉపాధ్యక్షుడు దంతురి నత్తయ్య నాయకులు బచ్చు శ్రీనివాస్,నర్సింహ,మాటూరి కృష్ణ,రేగురి అమరెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గొడుగు కిందకు జలవనరుల శాఖ

(మొదటి పేజీ తరువాయి)

ఈఎన్సీ పోస్టులను మంజూరు చేశారు. దీంతో రాష్ట్రంలో ఈఎన్సీల సంఖ్య ఆరుకు పెరుగనుంది.

### వివిధ పోస్టుల పెంపు

అదేవిధంగా సీఈ పోస్టులను 19 నుంచి 22కు, ఎస్ఈల పోస్టులను 47 నుంచి 57కు, ఈఈ పోస్టులను 206 నుంచి 234కు, డీఈఈ పోస్టులను 678 నుంచి 892కు, ఏఈఈ పోస్టులను 2,436 నుంచి 2,796కు, టెక్నికల్ ఆఫీసర్ల సంఖ్యను 129 నుంచి 199కి, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ల సంఖ్యను 173 నుంచి 242కు, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ల సంఖ్యను 346 నుంచి 398కి, నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్ల సంఖ్యను 31 నుంచి 45కు, సూపరింటెండెంట్ల సంఖ్యను 187 నుంచి 238కి, రికార్డు అసిస్టెంట్ల సంఖ్యను 134 నుంచి 205కు పెంచారు. పునర్వ్యవస్థీకరణ కారణంగా మొత్తం 945 అదనపు పోస్టులు అవసరమవుతాయని అంచనావేశారు.

### పలు ప్రాజెక్టులపై అధికారులకు సీఎం ఆదేశాలు

ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్య అంశంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టామని చెప్పారు. ప్రధాన ప్రాజెక్టుల్లో భాగంగానే కొద్దిపాటి లింకులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్షించారు. ఛనాక-కొరాట ప్రాజెక్టు బ్యారేజీ, పంప్ హౌస్, కెనాళ్లను 2021 జూన్ లోగా పూర్తి చేయాలని సీఎం సూచించారు.

చెన్నూరు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌తోపాటు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మధ్యతరహా ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించి మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్‌తోపాటు ఉన్నతాధికారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆసిఫాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టును అభివృద్ధి చేయడానికి ప్రాణహిత ప్రాజెక్టుపై అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

ఆదిలాబాద్ జిల్లాలో కుప్పి ప్రాజెక్టు, మహబూబ్ నగర్ జిల్లాలో గట్టు ప్రాజెక్టు, జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని నాగమడుగు ఎత్తిపోతల పథకం టెండర్లను వెంటనే పిలిచి, పనులు చేపట్టాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లాలో గోదావరి కరకట్టల పనులను వచ్చే వానాకాలంలోపు పూర్తి చేయాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని కోనారెడ్డి చెరువుకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పరకాల నియోజకవర్గం పరిధిలోని కోనాయమాకుల ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు.

అచ్చంపేట ఎత్తిపోతల పథకం చేపట్టాలని, దీనికోసం వెంటనే సర్వే నిర్వహించాలని సీఎం ఆదేశాలు జారీచేశారు. హుజూర్ నగర్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల కురిసిన వర్షాలవల్ల దెబ్బతిన్న అన్ని చెరువులకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ మంత్రులు సీ లక్ష్మారెడ్డి, జోగు రామన్న పాల్గొన్నారు.

అదేవిధంగా ప్రభుత్వ విప్‌లు బాల్క సుమన్, గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, రేఖా నాయక్, ఆత్రం సక్కు, హన్మంత్ షిండే, ఆరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదలశాఖ కార్యదర్శి రజత్ కుమార్, ఈఎన్సీలు సీ మురళీధర్, బీ నాగేంద్రరావు, హరిరామ్, సీఈ వీ రమేశ్, సీఎం ఓఎస్డీ శ్రీధర్ దేశ్ పాండే, సలహాదారు కే పెంటారెడ్డి, డిప్యూటీ ఈఎన్సీ ఎం అనిత, డీడీఏ కేఆర్ చందర్‌రావు, ఎస్ఈ ఎస్ భీమ్ ప్రసాద్, డీడీఎం సాజిద్, కే ప్రసాద్ పాల్గొన్నారు.

### కేసీఆర్ ఉద్యోగులకు తీపికబురు

### పీఆర్సీపై కీలక ప్రకటన.?

తెలంగాణ సీఎం కేసీఆర్ ఉద్యోగులకు త్వరలోనే తీపికబురు చెప్పనున్నారు. కొత్త సంవత్సరం కానుకంగా పీఆర్సీకి సంబంధించి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే రాష్ట్రంలో 50 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఉద్యోగులకు శుభవార్త చెప్పేందుకు సీఎం కేసీఆర్ సిద్ధమవుతున్నారు. న్యూఇయర్ గిఫ్ట్‌గా ఉద్యోగులకు వేతన సవరణ (పీఆర్సీ)గుడ్ న్యూస్ చెప్పనున్నారు గులాబీ బాస్. ఫిట్‌మెంట్ శాతాన్ని ప్రకటించడంతో పాటు, పీఆర్సీ కమిటీ గడువు పొడిగింపుపై ఈ రెండు మూడు రోజుల్లోనే కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని ప్రగతి భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఆదివారమే పీఆర్సీకి సంబంధించిన ఫైల్ సీఎం కేసీఆర్ వద్దకు చేరిందని సమాచారం. వాస్తవానికి పీఆర్సీ కమిటీ గడువు డిసెంబర్ 31తో ముగియనుంది. అయితే గడువును మరో మూడు నెలలపాటు పొడిగించాలని పీఆర్సీ చైర్మన్ సీఆర్ బిస్వాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రగతిభవన్‌కు సైతం చేరినట్లు సమాచారం. పీఆర్సీపై అధ్యయనాలు జరగ్గా, రాష్ట్రంలోని 3.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 2 లక్షల మంది పింఛనుదారులకు వేతనాలు ఎంత మేరకు పెంచితే ఎంత ఖర్చువుతుందో ఆర్థికశాఖ నివేదించింది. ఇదిలా ఉంటే సీఎం ఆదేశించిన వెంటనే పీఆర్సీకి సంబంధించిన నివేదికను అందించడానికి సీఆర్ బిస్వాల్ కమిటీ సిద్ధంగా ఉంది.

అయితే ఉద్యోగులకు సంబంధించిన కొత్త సర్వీసు నిబంధనల రూపకల్పనపై మరో నివేదికను వారు సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరో మూడు నెలలపాటు పీఆర్సీ కమిటీ గడువును పొడిగించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సీఎం కేసీఆర్ మాత్రం గడువు పొడిగింపు ఉత్తర్వులు రాక ముందే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం కానున్నట్లు సమాచారం. ఆ సమావేశంలోనే ఫిట్‌మెంట్ శాతాన్ని ఖరారు చేసి వెంటనే పీఆర్సీ అమలుపై ప్రకటన చేస్తారని ప్రగతి భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఏప్రిల్ 1 నుంచి పెంచిన వేతనాలను అందించనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తల నేపథ్యంలో సీఎం నిర్ణయంపై ఉద్యోగ వర్గాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి.

## పంచాయితీలకు పడిపోయిన ఆదాయం

నల్గొండ, డిసెంబర్ 28, :ప్రతి నెలా పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తున్నాం.. అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పంచాయతీల్లో సమస్యలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. వీధిలైట్ల నిర్వహణను ప్రయివేటు ఏజెన్సీలకు కట్టబెట్టడం విమర్శలపాలవుతున్నది. అభివృద్ధి కోసం సర్పంచులు అప్పులు చేసిమరీ ఖర్చుపెడుతున్నారు. వాటిని తీర్చలేక అవస్థలు పడుతున్నారు. ఆత్మహత్యలూ చేసుకుంటున్నారు. ఉపాధి పనులకు సంబంధించిన నిధులను విడుదల చేయడంలో కేంద్రం తాత్సారం చేస్తున్నది. దీనిపై కేంద్రానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లేఖ రాయాల్సిన పరిస్థితి వచ్చింది. పల్లెప్రగతితో గ్రామాల్లో కొత్తశోభ సంతరించుకున్నది. రాష్ట్రానికి మూడు స్వచ్ఛభారత్ అవార్డులు దక్కాయి. మిషన్‌భగీరథ ద్వారా 95 శాతానికిపైగా గ్రామాలకు తాగునీళ్లు అందుతున్నాయి. అదే సమయంలో ఫీల్డు అసిస్టెంట్ల తొలగింపుతో పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర పనిభారం పడుతున్నది.గ్రామాల్లో వీధిలైట్ల పర్యవేక్షణను ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్)కు పంచాయతీరాజ్ శాఖ అప్పగించింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వస్తు న్నాయి. సర్పంచ్‌లతో ఒప్పందం చేయించలేని అధికారులపై పంచాయతీరాజ్ శాఖ చర్యలు తీసుకోవడం గమనార్హం. లైట్‌పోతే ప్రయివేటు ఏజెన్సీ వాళ్లు వచ్చి కొత్తది వేసేసరికి ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి. ప్రజలకు సమాధానం చెప్పాల్సింది మాత్రం కండ్లముందే ఉండే సర్పంచే. పంచాయతీల వ్యయంలో ఏటా 10 నుంచి 15 శాతం వీధిలైట్ల కోసం ఖర్చవుతున్నది. ఏజెన్సీలకు అప్పగిస్తే ఆ భారం మరింత పెరిగే అవకాశముందనే విమర్శ ఉంది.ఏడాది గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద రాష్ట్రంలో దాదాపు 100 శాతం పనిదినాలు పూర్తయ్యాయి. ఈ విషయంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో ఉంది. ప్చ్! ఏం ప్రయోజనం. కరోనాకు భయకుండా...ఎర్రటెండకు బెదరకుండా కూలీలు పనులు చేస్తే నేటికీ వేతనాలు అందని దుస్థితి. కేంద్ర ప్రభుత్వం రూ.1719.25 కోట్ల నిధులకు గానూ రూ.694.99 కోట్లనే విడుదల చేసింది. ఇంకా రూ.1024 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.మల్టీపర్పస్ విధానం పంచాయతీ కార్మికుల మధ్య పంచాయితీ పెడుత ?న్నది. రాష్ట్ర ప్రభుత్వం మనుషులను బట్టి వేతనం ఇవ్వడానికి ససేమిరా అంటున్నది. దీంతో కొన్ని పంచాయతీల్లో 10 మందికి వచ్చే జీతాలను 15 మంది పంచుకుంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్న దౌర్భాగ్యపరిస్థితి ఈ ఏడాదీ కనిపించింది.పల్లెప్రగతితో గ్రామాల్లో కొత్త శోభ కనిపిస్తున్నది. పారిశుధ్యం మెరుగైంది. గ్రామాల పచ్చదనం, పారిశుధ్యంపైనా, పల్లె ప్రగతిపైనా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని రాష్ట్ర కేంద్రానికి చేరవేస్తున్నారు. డంపింగ్ యార్డులు, శ్మశానవాటికలు దాదాపు పూర్తికా వచ్చాయి. కల్లాల నిర్మాణాలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. హరితహారం కింద గ్రామంలో నాటిన మొక్కలను పంచాయతీలు బిడ్డల్లెక్క కాపాడుకుంటున్నాయి. పల్లె ప్రకృతి వనాలు ప్రాథమిక దశలో ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తున్నప్పటికీ జనాభా తక్కువగా ఉండి, ఆదాయ వనరులు లేని చిన్న పంచాయతీలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. కనీసం వీధి లైట్లు, తాగు నీటి పథకాల కరెంటు బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి ఉంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్లు పెట్టి మరీ పనిచేయిస్తున్నది. సర్పంచ్‌లు అప్పులు చేసి మరీ శ్మశానవాటికలు, డంపింగ్‌యార్డులు, ప్రకృతి వనాలు ఏర్పాటు చేయిస్తున్నారు. ఆ అప్పుల భారం తాళలేక ఇద్దరు సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారు. మరో సర్పంచ్ ఆత్మహత్యాయత్నం చేశారు. మరోవైపు సర్పంచ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, ఎమ్మెల్యే రూ.5 లక్షలు ఇస్తామన్న హామీ ఈ ఏడాదీ నెరవేరలేదు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# శ్లోక పాఠశాలలో ఘనంగా గీతా జయంతి వేడుకలు



కొత్తగూడెం,డిసెంబర్ 28, ప్రజాపాలన : శనివారం రోజున మణికొండ శ్లోక పాఠశాలలో గీతాజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గౌరవ అధ్యక్షులు శ్రీ వేదాంత చైతన్య ప్రభు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృత్రిమత్వంతో కూడిన విద్య కాకుండా సహజత్వంతో, ఆధ్యాత్మికతతో కూడిన విద్యను శ్లోక పాఠశాల అందిస్తుంది అని,ఇదే తరహాలో మరిన్ని పాఠశాలలు అందించాల్సిన అవసరం ఉందని చైతన్య ప్రభు అన్నారు.శ్లోకం అంటేనే భగవద్గీత, విలువలతో కూడిన విద్య విద్యార్థుల మానసిక వికాసానికి దోహద పడుతుంది అని కార్యక్రమం లో పాలుగొన్న చైర్మన్ శ్రీ బిట్ల శ్రీనివాస్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర్ గుప్తా,డైరెక్టర్ మురళీకృష్ణ,మోహిత్ పాత్రా,వెంకటరెడ్డి, మరియు ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.ప్రధానోపాధ్యాలు నవీన్ రెడ్డి పాఠశాల వార్షిక నివేదికపై పేరెంట్స్ కు అవగహన కలిపించారు.రెండు,మూడు తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అందరిని ఆకట్టుకున్నాయి,పాఠశాల అధ్యాపకులు,పిల్లలు వారి తల్లి దండ్రులు,కార్యక్రమం లో చాలా ఆనందంగా పాలుగోన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 29, డిసెంబరు 2020

# రోడ్లు మళ్లీ నదులవుతాయా?!

నదులన్నీ రోడ్లవుతున్నాయి జీసస్‌కు నడవడానికి దారి ఇచ్చిందో లేదో గానీ సముద్రం బహుళ జాతుల పారిశ్రామిక సముదాయాలకు మార్గమైంది. గహనాటవులూ గగనమూ వాహనాల గమనాలయినయి, కార్పొరేట్ల గమ్యాలైనవి. నదీతీరాల్లో వికసించిన నాగరికత ఇప్పుడు నాలుగు రోడ్ల కూడలిలో కుప్పకూలింది. సముద్రంలో కలిసే దగ్గర డెల్టాలో కాదు నదులు చీలేది, ఉక్కుముక్కు డేగకు విషకోరల వేయిపడగలకు ఏర్పడిన పేగుబంధానికి ప్రజాస్వామ్యాన్ని ఖాతరు చేయని బైపాస్ రోడ్ల దగ్గర. వాగొడ్డు ఊళ్లిపుడు రోడ్ల నదిలో మునిగిపోయాయి. ఆదివాసి గూడాలన్నీ ఆనకట్టల్లో మునిగిపోయాయి. నర్మద అయితేమి, పోలవరం అయితేమి, నదులు ముంచే చోట నదులను ముంచే డ్యాంలు వచ్చినవి. టాంకుబండు వెనుక ఉన్న తటాకం సముద్రం అనుకునేవాళ్లం. ఇపుడు హుసేన్‌సాగర్ సచివాలయం నెక్లెస్ అయింది. బేగంపేట ఎయిర్‌పోర్టుకు షార్ట్‌కట్ రోడ్ చతికిలబడింది. కాళేశ్వరం నుంచి సిరొంచకు ఎండాకాలంలో ప్రాణహిత మెరిసే ఇసుకదారిపై ప్రయాణం. గోదావరి ఎన్ని రోడ్ల కింద ఎన్ని రిజర్వాయర్ల కింద అణగిపోయిన ప్రవాహ గర్భస్రావమో ఇపుడు. నది తన మీంచి పరిగెత్తే రైలు అవుతుంది. రైలు తలమీంచి సర్రున జారే రోడ్డవుతుంది. కోల్పోయిన గోదావరిలో పైసలేయడానికి పిల్లల్ని కిటికీల దగ్గర లేపి ఏం చూపాలి? శ్రీశైల మల్లికార్జునుడు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు విద్యుత్కాంతులకు వెలవెల పోయాడు. నాగార్జునసాగరం వచ్చి బౌద్ధాన్ని నందికొండ ఎక్కించింది. మతం లేని ఆదివాసులు, బుద్ధుణ్ని నమ్ముకున్న దళితులు వలన గోసలో. బెంగళూరు హైదరాబాద్ నగరాల సౌందర్య నిర్మాణం చేసాడంటున్న విశ్వేశ్వరయ్య రాజ్ మార్గాల పజిల్లో మోక్షం సుడిగుండంలో చిక్కుకున్నట్లు దారి దొరకక స్థాణువయ్యాడు.

నదులూ సముద్రాలూ దాహంగొన్న రోడ్లయి ఊళ్ల మీద పడి, పట్టణాలలో చొరబడి నరమాంసం మరిగిన పులులయి గాండ్రిస్తున్నయి. అడ్డాకూలీలు, బతుకుదెరువులేని బడుగుజీవులు, స్త్రీలు, పసిపిల్లలు పులినోట్లో రోడ్డు వంటి జిహ్వా మంచి స్వాహా. రోడ్లను నదులుగా మళ్లీ మలుచుకునే, ప్రజలు నిర్మించుకునే చరిత్ర కోసం కదలికలు రోడ్ల దాడి నుంచి భూమి విముక్తి కోసం అడవులనుంచి చెట్లు కదలివచ్చే పదఘట్టనలు రాజ్యానికి అంతర్గత పెనుప్రమాదమైన రుతువులో పంచప్రాణాల వంటి నదుల దేశం నుంచి ఒక దార్శనికత, అన్ని ప్రాంతాల్లో మిగిలిన నీళ్లు, పంటలు, మనుషులు కొన్నాళ్లుగా రాజధానిని ముట్టడిస్తున్నాయి. నదుల వెనుక, పంటల వెనుక టుక్డే టుక్డే వాదాల కుట్ర ఉన్నదంటున్నది రాజ్యం. చైనా నుంచి పాకిస్తాన్ నుంచి కశ్మీరులో పొంచి ఉన్న రోడ్లు మన రోడ్ల మీద దురాక్రమణ చేస్తున్నాయంటున్నది. అంతే తప్ప ఆందోళనలో రైతులెవరూ లేరంటున్నది. ఖలిస్తానీయులు, మావోయిస్టులు మన రోడ్లను ధ్వంసం చేస్తున్నారంటున్నది. ప్రతిపక్షాలు కిసాన్‌లను రోడ్ల నుంచి తప్పుదారి పట్టిస్తున్నాయంటున్నది. కాకపోతే ఢిల్లీనుంచి అమృతసర్ మీదుగా వాఘా బార్డర్ దాకా హైవేలుండగా పొలాల గట్ల మీద, గోధుమ చేన్లలో, కాల్వల వెంబడి కాలిబాట అలవాటయిన రైతులు రాజధానికి నడిచి రావడం ఏమిటి? పాదాల నదులను పార్లమెంటు పునాదుల్లోకి మళ్లించడమేమిటి, ప్రజాస్వామ్యాన్ని సమూలంగా కూల్చే కుట్ర కాకపోతే అంటున్నది. ఎవరు చెప్పాలి తెలిసీ తెలియని మూరు? నికి నదులు, పంటలు, రైతులు, రైతాంగం ఆహారం అంత నిజమని. అవసరమంత నిజమని. స్వాతంత్ర్యమంత నిజమని.

# నిరంతర భాషా కృషీవలుడు

నలిమెల భాస్కర్ పద్నాలుగు భారతీయ భాషలను స్వయంకృషితో నేర్చుకున్నారు. తెలంగాణ భాష పట్ల ఉన్న అపోహలను దూరం చేశారు. మారుమూలల్లో ఉన్న పదాల తెలుగుదనం గురించి రాయడం ద్వారా భాషా గౌరవాన్ని ఇనుమడింపజేశారు. భాషను కూడా సులభ రీతిలో రాయడం ద్వారా భాషాభిమానులకు, పరిశోధకులకు మరింత ఉత్సాహాన్ని కలిగించారు. తెలంగాణ ప్రాంత భాష ఇతర ప్రాంతాల భాష కన్నా భిన్నమైన వాగ్వ్యవహారాన్ని కలిగి ఉన్నది. అందువలన సమైక్య రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అక్కడి పండితులకు ఇది తౌరక్యాంధ్రంగా వినిపించింది. ఈ ప్రాంత వ్యవహార భాష ప్రభుత్వ పాలన, ప్రసార, విద్య, న్యాయ ఇత్యాది రంగాలలో పనికిరానిదయింది. తెలంగాణ పదంలోనే తెలుంగు ఉన్నప్పటికీ ఇక్కడ మాట్లాడేది తెలుగు కాదనే అపనింద ఈ ప్రాంత బుద్ధి జీవులను ఆలోచింప జేసింది, పరిశోధింపజేసింది. తెలంగాణ ప్రాంత భాష గురించి పరిశోధన, పరిశ్రమ చేసిన వాళ్ళలో బిరుదు రాజు రామరాజు, యశోదా రెడ్డి, రవ్వా శ్రీహరి, నలిమెల భాస్కర్ ముఖ్యులు. డా. నలిమెల భాస్కర్ తెలంగాణ ఉద్యమ తొలి దశ కాలానికి ముందు ద్రావిడ భాషలలోని ప్రధాన భాషల సామెతల మీద పరిశోధన చేశారు. తెలంగాణ భాషలో 'రాతి గుండెలు' పేరుతో 1976లో కవితను, 1977లో 'మంద' పేరుతో కథను రాశారు. తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో జరిగిన అనేక సభల్లో తెలంగాణ ప్రాంత తెలుగు విశిష్టతను ప్రసంగాల ద్వారా తెలియపరచారు. తెలం గాణ భాష గురించి చేసిన కృషిలో భాగంగా తెలంగాణ పదకోశం, బాణం వ్యాసాలు, పోతన తెలంగాణ పద ప్రయోగ సూచిక, బసవ పురాణ పద ప్రయోగ సూచిక (సంపా), తెలంగాణ పత్రికలో పలుకుబడి కాలమ్, తెలం గాణ భాష-దేశ్య పదాలు (2017), తెలంగాణ భాష- సంస్కృత పదాలు (2019), తెలంగాణ భాష-తమిళ పదాలు (2020) మొదలైన రచనలు చేశారు. నలిమెల భాస్కర్ 2003లో రూపొందించిన 'తెలంగాణ పదకోశం' మొదటి తెలంగాణ మాండలిక పదకోశం. తెలంగాణ ప్రజల వ్యవహార భాషకు సంబంధించిన మొదటిపద సేకరణ ఇది. తనకు గుర్తున్న పదాలను, పదబంధాలను, సామెతలను రాశిపోశారు. అట్లాగే, తెలంగాణ ప్రాంత సాహితీ సంపుటాలను పరిశీలించారు. ఆనాటి ఉద్యమ అవసరాలకోసం ఏడు ఎనిమిది నెలల కాలంలో తయారైన కోశమిది. బహుభాషావేత్త కావడం వలన పదాల అర్థాలను సులువైన ప్రామాణిక భాషలో రాశారు. పదబంధాలకు, జాతీయాలకు, సామెతలకు అవసరమైన చోట వివరణలు ఇచ్చారు. ఈ పదకోశానికి రాసిన ముందుమాటను తెలంగాణ ఇంటర్మీడియట్ తెలుగు వాచక పాఠ్యాంశంగా తీసుకున్నారు. మొదట ఏడువేల పదాలతో వెలువడి తర్వాత సుమారు పదివేల పదాల పుస్తకంగా 2016లో పునర్ముద్రణ పొందింది. తెలంగాణ భాష ప్రత్యేక లక్షణాలను విశ్లేషిస్తూ 2008లో వచ్చిన వ్యాస సంపుటి 'బాణం'. దీని ద్వారా ఇంతకు ముందెవరూ చెప్పని తెలంగాణ భాష లక్షణాలను నిర్ధా రించే ప్రయత్నం చేశారు. ఇక్కడి పదాల ప్రత్యేకతకు కారణమైన నాదాత్మకత, లయాత్మకత, ద్విత్వీకరణ, సంయుక్తీకరణ, వ్యుత్పత్తులు, సామెతలు, జాతీయాల విశేషాలను వివరించారు. ప్రాచీన లక్షణాలు, అచ్చ తెలుగుతనం, ఉర్దూ భాషా ప్రభావం తదితర అంశా లపై సాధికారిక వివరణలు ఇచ్చారు. తెలంగాణ ప్రజలు ఇతర భాషా పదాలను, పద బంధాలను స్వాంగీకరణం చేసుకునే తీరును వివరించారు. వనభోజనాలను వంటలకు పోవుడనిబీ కేశఖండనాన్ని పుట్టెంటికలనిబీ ఖనన హననా లను కాలేసుడు, బొందవెట్టుడనిబీ అస్థికల నిమజ్జనాన్ని బొక్కలు కలిపివచ్చుడు అని తత్సమాలకు అసలు సిసలు తెలుగు మాటలు ఉపయోగిస్తారని ఉదాహ రించారు. క్రియా పదాలలోనూ, బంధుత్వ వాచకాల లోనూ, సంబోధనల్లోనూ ద్రావిడ లక్షణాలు, అచ్చ తెలుగు నుడులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయని విశ్లే షించారు. మహమ్మదీయ పాలనలో అంగూర్లు, సేపులు, మోసంబీలు, సంత్రాలు, చాపత్త, ఇజ్జత్, బేఫికర్ లాంటి మరెన్నో ఉర్దూ పదాలు తెలంగాణ తెలుగులో మిళితమయినాయని చూపారు. ఇవేకాక, తెలంగాణ భాష ప్రామాణికత - ప్రతిపాదనలు పేరుతో తెలంగాణ భాషను విద్యా పరిపాలనా రంగాలలో వినియోగంలోకి తేవడానికి అనుసరించవలసిన పద్ధతుల గురించి రాశారు. తెలంగాణ భాషా, మాండలికమా అన్న చర్చ చేస్తూ తెలంగాణలో ఉన్నది చక్కటి తెలుగేనని దీన్ని మాండలికం అనవలసిన అవసరం లేదని నిర్ధారించారు. పోతన ప్రాంతం గురించి వివాదాలు చెలరేగినప్పుడు వ్యాసాలు, కవితలు రాయడమే కాక, పోతన భాగవతం ఆధారంగా తెలంగాణ ప్రాంతపద ప్రయో గాలను జల్లెడ పట్టారు. ఇది పుస్తకంగా రావలసి ఉన్నది. తెలుగులో నన్నయ, తిక్కన, నన్నెచోడ, శ్రీనాథుడు తదితరుల పదప్రయోగ కోశాలు వచ్చాయి. మరే లనో సోమన, పోతనలవి రాలేదు. ఆ దిశగా ఒక ప్రయత్నం చేస్తూ పాల్కురికి సోమన బసవ పురాణ పద ప్రయోగ సూచికను ఈ వ్యాసరచయితతో పాటు మరి కొందరితో కలిసి రూపొందించి ప్రకటించారు. తెలంగాణ భాష దేశ్య పదాలు పుస్త కానికి ప్రధాన వనరు శబ్ద రత్నాకరం. దీనిలో దేశ్యములుగా గుర్తించబడిన వేల పదాలలో తెలంగాణ ప్రాంతంలో నేటికీ వాడుకలో ఉన్న పదాలను గూర్చి రాసిన వ్యాసాల సంకలనం. తత్సమ, తద్భవాలు కాకుండా తెలుగు ప్రాంతంలో వ్యవహారంలో ఉన్న పదాలు దేశ్యాలు. సంస్కృత, ప్రాకృత, ఉర్దూ, ఆంగ్ల పదాలు అనేకం వ్యవహార భాషలో చేరి దేశీ మాటలు పల్లెలకు పరిమితమవుతున్నాయి. ఎవరైనా ఉపయోగిస్తే వింతగా వినిపిస్తుంది ఇపుడు. తెలంగాణలో అటాంకల, ఇటాంకల అనే మాటలున్నాయి. వీటిలో ఉన్నది అంక అనే దేశ్యమని అంక అంటే ప్రక్క అని అర్థాన్ని చూపి వివరణ ఇచ్చారు. తెలంగాణలో కోలె అనే అవ్యయం ఉన్నది. ఇది నన్నయాదులు ప్రయోగించింది, పరమ ప్రాచీనమైనది. ఇది నేటికీ పండుగ్గోలె, ఆదివారం గోలె మొదలైన వాటిల్లో వాడుకలో ఉన్నదని, దీనికి నుండి, మొదలు, సమయము మొదలైన అర్థాలున్నాయని వివ రించారు. ఇట్లా అర్ర, అలుగు, అదలు, అచ్చు, అసలు, ఆడుబిడ్డ, కోర, గత్తర, గచ్చు, గెదుము, గుల, గొట్టు, గోటు, గోందు, చెలగు, చేగ, చానపి, చామ నలుపు, చిర్రు, చిల్లు, సోలుపూత, చుట్ట, చొప్పు, చోపు, జీబు, జంగిలి, తొగరు మొదలైన అనేక పదాల వెనుక ఉన్న మార్పులను, నేటి వాడుక తీరును వాక్య ప్రయోగాలతో వివరించడం వలన అందరికీ సులువుగా అర్థం చేసుకొనే వీలు కలుగుతుంది. తెలంగాణ భాష సంస్కృత పదాలు మరొక విలువైన పుస్తకం. నిజానికి తెలుగేదో సంస్కృతమేదో తెలియనంతగా కలిసిపోయిన పదాల గురించి చదివినప్పుడు మనం ఆశ్చర్యపోతాం. ఇది కూడా శబ్దరత్నాకరంలో సంస్కృ తంగా గుర్తించిన పదజాలానికి వివరణే. అయితే వీటిలో కొన్ని యథాతథంగా ఉండగా మరికొన్ని సం యుక్తాలుగా, ద్విత్వాలుగా మారి, ఇంకొన్ని ఒత్తక్షరాలు పోయి, కొన్ని సమాసాలుగా రూపొందినాయని గుర్తించారు. వర్ణ సమీకరణ, వర్ణ లోప, వర్ణాదేశాదులతో తెలంగాణీకరించుకున్న పదాలు అనేకం గుర్తించి వివరించారు. కొన్ని పదాలకు అర్థ సంకోచ, వ్యాకోచ, విస్తృత, విపరిణామాల వలన మార్పు చెందిన తీరును గుర్తించి ఉదహరించారు. ఆ కోవలో అపేక్ష ఆపచ్చన, అగ్ని అగ్గి, ప్రజ్ఞ పెగ్గె, నిబద్ధం నివద్దె, అస్త్రం అతారె, ఆదిత్యవారం అయితారం, పదిలం పయిలం, ఈళిక ఈల పీట, శివం సిగం, ఏకాదశి యాకాశి, ప్రగ్రహం పగ్గం... ఇలా రూపొందాయని అనేక పదాలకు సముచిత ఉదాహరణలు ఇచ్చారు. 'తెలంగాణ భాష - తమిళ పదాలు' పుస్తకంలో, తమిళ భాషలో ఉన్న కొన్ని వందల పదాలు తెలంగాణ ప్రజల నోటి భాషకు, వ్యవహారానికి దగ్గరగా ఉన్నవని గుర్తించారు. తమిళంలో ఉన్న పదానికి గల సామీప్యతను, అర్థ పరిణామాన్ని, పద పరిణామాన్ని సరళంగా చెప్పారు. తెలంగాణలో ఇంటికి వచ్చిన చుట్టాల పట్ల చూపే మర్యాదను 'అర్సుకునుడు' అంటారు. దీనికి మూలం తమిళంలోని 'అఱిదల్' అని, దానికి ఉన్న విచారించు, తెలుసుకొను మొదలైన అర్థాల పరిణామమేనని గుర్తించారు. ఱకారం కూడా సాధువుగా మారిందన్నారు. దీనికి సాక్ష్యంగా మహాభారత ఉద్యోగ పర్వ తృతీయాశ్వాసంలోని 'సిరినాకే లందునే గ్రాసవాసో దైన్యంబులు వచ్చు నా యరయు నీ చుట్టాలకున్' అనే ప్రయోగం కూడా కనిపిస్తుంది. తమిళంలోని 'అఱై'లోని 'ఱ'కారం కూడా సాధువుగా మారి 'అర్ర' కావడాన్ని కూడా చూపారు. 'ఏనుకునుడు' అంటే విత్తిన గింజ, నాటిన మొక్క వేళ్ళూనుకొని నిలదొక్కు కోవడం దీనికి మాతృక లాంటి 'ఈనుదల్' తమిళంలో ఉన్నదని చూపారు. అవి, ఇవి,



ఏవి అనేవి సర్వనామ బహువచనాలు. వీటికి తమిళంలో సమానంగా అవై, ఇవై, ఎవై అని ఉన్నాయని, కానీ, తెలంగాణలో అవ్వి, ఇవ్వి, ఇవ్వి అని వ్యవహరింపబడుతున్నాయంటారు. అట్లాగే, ద్వితీయా ప్రత్యయం చేరినప్పుడు తమిళంలో 'అవట్టైగ్రళై, ఇవట్టైగ్రళై, ఎవట్టైగ్రళై' అనే వాటికి సమానంగా తెలంగాణలో అవ్వీటిని, ఇవ్వీటిని, ఎవ్వీటిని వంటి మార్పు పొందాయని, ఇతర తెలుగు ప్రాంతాల్లో 'వాటిని' మొద లైన రూపాలే ఉన్నాయని వివరించారు. ఒర్రుడు అనే మాటకు ఉళఱల్ మాతృకగా ఒర్లుడు, ఒర్రుడు వంటి మాటలు ఏర్పడ్డాయని తెలుసుకోగలుగుతాం. రుద్రాక్షం తమిళంలో ఉరుద్దిరాక్కం కాగా తెలంగాణలో ఉద్రాక్ష అని ఉండడం, ఉఱుక్కుదల్ అనేది తెలంగాణలో ఉరుకుగా ఉండడం అర్థంలోనూ రూపంలోనూ ఉన్న దగ్గరితనాన్ని తెలుపుతుంది. ద్వంద్వ సమాసాల్లో బహువచన లోపం దక్షిణ ద్రావిడ లక్షణం కాగా తెలంగాణలో కాయగూర, తల్లిదండ్రి, మాయమంత్రంలాంటి ప్రయోగాలు కనిపిస్తున్నా యని చూపారు. తెలుగు మధ్య ద్రావిడ భాష ఐనప్ప టికీ, మూల ద్రావిడ లక్షణాలు ఎక్కువగా ఉన్న దక్షిణ ద్రావిడ భాషైన తమిళంలోని పదాలకు సమీప మార్పులు కనిపిస్తున్నాయని అనేక ఉదాహరణలు చూపారు. భాస్కర్ పద్నాలుగు భారతీయ భాషలను స్వయంకృషితో నేర్చుకున్నారు. ద్రావిడ భాషలలో పరిశోధనతో పాటు ఇతర భాషలలోని విశిష్ట రచనలకు అనువాదాలు కూడా చేశారు. అనేక భాషల సాహిత్యాన్ని తెలుగులోకి, తెలుగు నుండి అనేక భాషలలోకి అనువాదాలు చేశారు. అనువాదాల గురించి అనేక భాషల అధ్యయనం చేసి, అనుసృజన చేయడం ద్వారా తెలుగు భాషా సాహిత్యాలకు పుష్టిని, ప్రాచుర్యాన్ని కలిగించారు. తెలంగాణ భాష పట్ల ఉన్న అపోహలను దూరం చేశారు. మారుమూలల్లో ఉన్న పదాల తెలుగుదనం గురించిరాయడం ద్వారా భాషా గౌరవాన్ని ఇనుమడింపజేశారు. సులభ రీతిలో రాయడం ద్వారా భాషాభిమానులకు, పరిశోధకులకు మరింత ఉత్సాహాన్ని కలిగించారు.

# లోన్ యాప్‌లతో అప్పుల తిప్పలు




ఇటీవలి కాలంలో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు యాప్‌లను ఏర్పాటు చేసుకుని ఇన్స్టంట్ మని లోన్ పేరుతో అతి సులువుగా రుణాలు మంజూరు చేస్తామని ప్రచారం చేస్తూ, యాప్ ద్వారా రుణాల్ని అందించటం, యాప్ ద్వారానే వివరాలన్ని సేకరించి, అడిగినంతనే అప్పు ఇచ్చేయుటం చేస్తున్నారు. దాన్ని తిరిగి చెల్లించేటప్పుడు అధిక వడ్డీలు, పెనాల్టీలను వసూలు చేస్తూ రుణ గ్రహీతలను అనేక రకాల బాధలకు గురిచేస్తున్నారు. వీటి బారిన పడిన వారు ఆస్తులు పోగొట్టుకోవడం, కొత్త అప్పుల చిక్కుల్లో చిక్కుకోవటం, అన్నింటికి మించి పరువు పోయిందన్న వేదనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి ఉదంతాలు అధికమవుతున్నాయి. ఇటువంటి రుణాలిచ్చే యాప్ సంస్థల ఒత్తిడితో, దోపిడీతో దేశంలోను, తెలుగు రాష్ట్రాలలోను అనేక మంది యువకులు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. విచ్చలవిడి ఖర్చులకు అలవాటు పడిన యువత తక్కువ వడ్డీకే తక్షణ రుణాలు ఇస్తున్న యాప్ సంస్థలకు ఆకర్షితులై రుణాలు తీసుకుంటున్నారు. ఈ సంస్థలు రుణాలు తీర్చడంలో ఆలస్యమైనా, రుణగ్రహీతలను ఎగవేతదారులుగా, మోసకారులుగా ముద్ర వేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ మంది మనస్తాపానికి గురవుతున్నారు. అంతేగాక ఆత్మహత్యలు లాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. అంతేగాక దేశ వ్యాప్తంగా భారీగా యువత వ్యక్తిగత సమాచారం కూడా దోపిడీకి గురవుతోంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి యాప్లను నిషేధించాల్సిన అవసరం ఉంది . ఇటీవలి కాలంలో ఒక వ్యక్తి ఇలాంటి ముప్పై యాప్‌ల దగ్గర అప్పు తీసుకొని, దారుణ స్థితికి చేరుకొని, వారి వేధింపుల్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆధారంగా, ఈ అంశంపై అలెర్టు అయిన సైబరాబాద్ పోలీసులు ఈ వ్యవహారంపై ఫోకస్ పెట్టగా, ఆన్లైన్లో పెద్ద ఎత్తున రుణ యాప్ లు ఉన్నట్లు గుర్తించారు. వీటికి చాలామేరకు అధికారిక అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. యాప్ పేరుతో సాగుతున్న రుణ దందా చాలా దారుణంగా ఉందని, మానసిక హింసకు గురి చేసే విధంగా ఉందని పోలీస్ అధికారులు అంటున్నారు. ఇటువంటి వైఖరిని ప్రదర్శించే కొన్ని యాప్‌లను పోలీసులు ఇప్పటికే గుర్తించారు. "ఇన్ క్యాష్, క్యాష్ ఎరా, క్యాష్ లయన్, మాస్టర్‌మెలన్, లక్కీ వాలెట్, కోకో క్యాష్, రుపీప్లస్, ఇండియన్ లోన్, క్రెడిట్ ఫించ్, ట్యాప్ క్రెడిట్, రాథన్ లోన్, క్యాష్ పోర్ట్, స్మైల్ లోన్, క్రెడిట్ డే, క్యాష్ టుడే, లక్కీ రూపీ, గో క్యాష్, స్నాప్‌ఇట్ లోన్, లోన్ జోన్, క్విక్ క్యాష్, పండారూపీస్, ప్లే క్యాష్, ధని, లేజీ పే, లోన్ ట్యాప్, ఐపీపీబీ మొబైల్, మైక్రెడిట్, క్విక్ క్రెడిట్, క్యాష్‌ఆన్, రూపీస్ ప్లస్, రూపీ నౌ, ఎలిఫెంట్ ఓలన్, ఆంట్ క్యాష్, క్విక్ మనీ, అల్ప్ క్యాష్" ఇలాంటి యాప్స్ ఈ జాబితాలో ఉన్నాయి. వీటి గురించి దర్యాప్తు చేస్తున్న పోలీస్ అధికారులు అనేక అంశాలను వెల్లడించారు. వసూళ్ల విషయంలో నింబంధనలు పాటించడం లేదని, రుణాలు వసూలు చేసే విషయంలో ఇన్‌స్టంట్ లోన్ నిర్వాహకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఆర్బీఐ నిబంధనలు అనుసరించటం లేదని గుర్తించారు. రుణాలు సకాలంలో చెల్లించని బాధితులను వేధించడం, వారి కాంటాక్టు లిస్టులోని వ్యక్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు, సందేశాలు పంపడం లాంటివి చేస్తున్నారు. అధిక వడ్డీ కోసం నిర్వాహకులు కావాలనే ఇలాంటి నిబంధనలు పెట్టి, లీగల్‌గా ఇరికించి, ఇన్‌స్టంట్ లోన్లు ఇస్తున్నారు. ఆర్బీఐ అధికారులు స్పందించి ఇటువంటి సంస్థలపై చర్యలు తీసుకోవాలి. ఇన్‌స్టంట్ రుణాలు ఇచ్చే దారుణ యాప్‌లు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల విషయంలో ఆర్బీఐ స్పష్టత ఇవ్వాలి. మొత్తం 16 యాప్‌లకు సంబంధించిన కాల్‌సెంటర్లను పోలీసులు గుర్తించి విచారణ జరుపగా, దారుణ యాప్‌లతో ఇన్‌స్టంట్ రుణాలు ఇచ్చి, ముప్పై నుంచి నలభై శాతం వడ్డీతో రుణ బాధితుల ఉసురు తీస్తున్నట్లు తేలింది. ఆర్బీఐలో రిజిస్టర్ అయిన ఎన్.బీ.ఎఫ్.సీలు థర్డ్ పార్టీల ద్వారా రుణాలు ఇవ్వొచ్చని నిబంధన ఉంది. లోన్స్ ఇచ్చేటప్పుడు వడ్డీ ఎంత అనేది నిబంధనల్లో ఎక్కడా చెప్పకపోవడంతో ఇలాంటి నిబంధనలు అడ్డం పెట్టుకున్న ఎన్.బీ.ఎఫ్.సీలు థర్డ్ పార్టీల ద్వారా రుణాలు ఇచ్చి వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని ఇష్టానుసారంగా వడ్డీ వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే లొసుగును అడ్డం పెట్టుకొని ఒక్కో యాప్ నిర్వాహకులు ఒక్కో వడ్డీ రేటుతో రుణ గ్రహీతలను వేదిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి మైక్రో ఫైనాన్స్ యాప్ లలో లోన్ తీసుకున్న భాదితులు తీసుకున్న డబ్బుకి యాభై శాతం పైగా వడ్డీ చెల్లించినట్లు భాదితులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ ఆన్లైన్ లోన్ యాప్స్ కాల్ మనీ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకున్న పోలీసులు యాప్ లను కట్టడి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే పోలీస్ అధికారులు కాల్ మనీ యాప్స్ నిషేధించాలని కేంద్ర హోం శాఖ, ఐటీ శాఖలకు లేఖలు రాశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని కట్టడి చేసేందుకు కృషి చేయాలి. వీటిని నిషేధించి ప్రజలను అప్పుల బాధల నుంచి విముక్తి చేయాలి. వీటి కార్యకలాపాల మీద నిఘా ఉంచి అక్రమ దందాలు, వేధింపులు ఆపేందుకు కృషి చేయాలి.

- వాసిలి సురేష్
9494615360

## పద్మశాలుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి కృషి

### టి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని పద్మశాలి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా టి.. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పరిగి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎల్ రమణను శాలువతో సన్మానించారు. పద్మశాలుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని రమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి పద్మశాలి సంఘం అధ్యక్షుడు నారాయణ కార్యదర్శి శ్రీశైలం జిల్లా సభ్యులు సురేష్ బాబు,సంఘం సభ్యులు బాలస్వామి,రాజు,రామస్వామి,అవధుత, వెంకటయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ) : సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భరోసా కల్పించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని బంట్వారం మండలానికి చెందిన బొపునారం గ్రామంలో మైనింగ్ జరపకుండా ఆపాలని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిపి రాములు నాయకులు శరణరెడ్డి గ్రామస్థులు జగ్గా రెడ్డి, నర్సింహారెడ్డి, ఖాన్ పాషా, నర్సింలు, మాధవ రెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేలా చూస్తాం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ) : న్యాయం జరిగేలా చూస్తామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు మరియు కేరెల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గత 50 సంవత్సరాలుగా సాగులో ఉన్న భూమికి గతంలో పాస్ బుక్కులు జారీచేసినప్పటికి రెవెన్యూశాఖ తమ ఆధీనంలో ఉన్న భూమిగా చూపించడంతో కొత్త పాస్ బుక్స్ ఇవ్వటం లేదని కేరెల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరానికి తగు చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఒ కృష్ణ, రెవెన్యూ అధికారులు, మాజీ సర్పంచ్ సంతోష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కు పరిచయాలు



వెల్గటూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన) : తెలంగాణ రాష్ట్ర బి.జె.పి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కు తెలంగాణ బి.జె.పి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు పెద్దపెల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు వివేక్ వెంకటస్వామి నేతకాని సంఘం అధ్యక్షులు జాడి రాజేశంను, కాదే సూర్యనారాయణ ప్రత్యేకంగా పరిచయం చేసిన వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా స్థానికంగా పార్టీ వెల్గటూర్ మండల బి.జె.పి స్థితిగతులు ముచ్చటించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం నాయకులు కాడి సూర్యనారాయణ ఇక్కడి స్థితిగతులను రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. సుల్తానాబాద్, జూలపల్లిలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేంద్ర మంత్రివర్యులు పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన సందర్భంగా మండల నాయకులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా జాడిరాజేశం, కాదే సూర్యనారాయణ వివేక్ వెంకటస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ 136వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు





బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ లో 17వ,16వ,18వ13వ డివిజన్లో కార్పొరేటర్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 136 వ ఆవిర్భావ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా బడంగపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పక్కన కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలవూలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... నిరుపేదలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు సంబంధించిన అంశాలను లిఖితపూర్వకంగా పేద ప్రజలకు ఇల్లు కానీ భూముల గాని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఎన్నో మంచి పనులు ప్రజలందరికీ తెలిసిన విషయమే గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్న ప్రజలు, గెలిచిన వ్యక్తులు వేరే పార్టీ లో కి వెళ్ళినా వారు, ప్రజలందరూ మోసపోయామని బాధపడిన వాళ్ళు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతరానికి ఆశాజ్యోతిగా ఇప్పుడు వెలుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి బడంగ్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలు నాయక్, బండారి మనోహర్, సీనియర్ పార్టీ నాయకులు బలిగొని జంగయ,నవారు మల్లారెడ్డి, బొయపల్లి గోవర్ధన్ రెడ్డి, గుడ్ల శ్రీను, గట్టు బాల కృష్ణ,రామిడి శ్రీనివాస్ రెడ్డి, ఎం. జగన్మోహన్ రెడ్డి, లగ్గల మధు, ఆర్. సందీప్ రెడ్డి, రాజేందర్, వంశిదర్, సునీల్,రొడ్డ రాజు, రజనీ, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతలు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం





బాలాపూర్ : ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు కార్పొరేషన్ ఎస్సీ మోర్చ అధ్యక్షులు గుండె నాగార్జున బాబు, జె.డి కుమార్ ల ఆధ్వర్యంలో దళితులకు గత అసెంబ్లీ ఎన్నికలప్పుడు కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు వెంబడే అమలు చేయాలని బీజేపీ నేతలు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర నాయకుడు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీ రాములు యాదవ్ హాజరై.. ఈ సందర్భంగా మాట్లాడుతూ....దళితున్ని సిఎం చేస్తా అని అన్నావు ఎక్కడుంది కేసీఆర్..? మీరు చెప్పే మాటల్లో ఇప్పటివరకు ఏవైనా నిజాలు ఉన్నాయా? అసత్యాలతో చెప్పి గద్దెక్కవూ.. మీరు ఇచ్చిన వాగ్దానాలు దళితులకు వెంబడే అమలు చేయాలని అన్నారు. ఇచ్చిన మాటలు తప్పించుకుంటే ఊరుకోము ఆగ్రహంతో హెచ్చరించారు. శంకర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలను ప్రతి విషయంలో మోసం చేయాలని చూస్తున్నావ్... తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులగా ఉద్యమం చేసిన వాళ్లందర్నీ పక్కనపెట్టి మీ కుటుంబ సభ్యుల పరిపాలన చేస్తున్నారు. ప్రజలందరూ ఆగ్రహంతో మొన్న దుబ్బాక నిన్న జిహెచ్ఎంసి లో పబ్బం పట్టారు. ఇప్పుడైనా స్పందించి నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్, దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడ చేసిన తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా,కు స్పందించాలని సీఎంకు డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ రాష్ట్రం పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని, తెలంగాణ ప్రభుత్వానికి ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉంది ఆగ్రహంతో హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొప్పుల భాష మాట్లాడుతూ... యావత్ తెలంగాణ దళితులు 60 లక్షల మంది ఉన్నారు. మీరిచ్చిన వాగ్దానాలు 45 లక్షల మందికి సెంటు భూమి లేదు.....? మూడు ఎకరాలు భూమి ప్రతి ఒక్కరికి ఇవ్వాలి, అదేవిధంగా అసైన్మెంట్ భూములు ఉన్న దళితులకు పట్టా చేయాలినీ, నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇస్తూ, వ్యవసాయం చేస్తున్న అసైన్మెంట్ భూములను వెంటనే వారి పేరు పైన పట్టాలు ఇచ్చి రిజిస్ట్రేషన్లు చేయాలని చెప్పారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగులు ప్రతిష్ఠించాలినీ ముక్తకంఠంతో బిజెపి నేతలందరూ డిమాండ్ చేస్తున్నారు. అతి తొందర్లో అమలు కావాలి అన్నారు. బాలాపూర్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి ఈ డిమాండ్లు అతి తొందరలో పూర్తి కావాలని, ఆగ్రహంతో డిమాండ్ చేస్తూ, 60 లక్షల మంది దళితుల ఉన్న రాష్ట్రం మొత్తం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మీరు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలని లేకుంటే ధర్నాలతో రాష్ట్రం దద్దరిల్లేటట్లు మారుమోగుతాయి అని హెచ్చరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెంద్యాల నరసింహ్మా, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, బడంగ్పేట్ మీర్పేట్ కార్పొరేషన్ల కార్పొరేటర్లు వివిధ మోర్చి అధ్యక్షులు, జిల్లా కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి మల్లారెడ్డి మేయర్ వెంకట్ రెడ్డిల పై ఆరోపణలు అర్ధరహితం

### ఖండించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

### సాయి ప్రియ కాలనీ వాసులు దుష్ట శక్తుల వలలో పడవద్దు



మేడిపల్లి, డిసెంబర్28 (ప్రజాపాలన) : మేడిపల్లి మండలంలో సర్వే నెంబర్ 10,11 లో ప్లాట్ల విషయంలో అన్యాయం జరిగిందంటూ దానికి కారణం మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అని ఆరోపణలు చేసిన సాయి ప్రియ కాలనీ వాసుల మాటలను ఖండించారు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 10,11లో 33 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అందులోనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, సబ్ స్టేషన్, గుడి, డంపింగ్ యార్డ్ ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కలెక్టర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ వేయాలని ఆదేశించారని, కలెక్టర్ ఆదేశాలను మేడిపల్లి తాసిల్దార్ సర్వే చేసి 8 నెలల క్రితం కలెక్టర్ కు రిపోర్ట్ ఇచ్చారని. కలెక్టర్ ఆదేశాల మేరకే ఫెన్సింగ్ చేయించామని అన్నారు. కేవలం 10,11 సర్వేనెంబర్ లో కాకుండా, 103 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ అవసరాల కొరకు, ఎమ్మార్వో, వాటర్ వర్క్స్ బోర్డు అవసరాల కొరకు అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ పార్క్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ స్థలాలను పరిశీలించామని వివరించారు. గతంలో వెంచర్ చేసిన వాళ్లే సర్వే నెంబర్లు 7,8,9లకు బదులు సర్వే నెంబర్ 10,11 లో ప్లాట్లును కేటాయించి ప్రభుత్వాన్ని, హెచ్ఎండీఏను తప్పుదారి పట్టించారని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఎటువంటి అనుమతి లేకుండా ఉన్న సాయి ప్రియ కాలనీలో ఒకే ఒక నిర్మాణం జరిగిందని, ఏండ్లుగా ఉన్న సమస్యను ఇప్పుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్,కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గతంలో సాలార్జంగ్ కంచ సమస్యను మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని, ప్లాట్లు కొని మోసపోయిన వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారని, అలాంటప్పుడు మంత్రి మల్లారెడ్డికి కానీ, మేయర్ జక్క వెంకట్ రెడ్డికి కానీ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాల్సిన అవసరం ఎందుకు ఉంటుందని, ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం అందుబాటులో ఉండే మేము, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పదంలో దూసుకెళ్తుంది కాబట్టి ఓర్వ లేని కొన్ని దుష్ట శక్తులు కావాలనే సాయి ప్రియ కాలనీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని. వారి మాటలు వినకూడదని హితవు పలికారు. స్థల వివాదం కోర్టు ఆధీనంలో ఉంది కాబట్టి కోర్టు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు తెలిపారు.

## తెలంగాణ గల్ఫ్ కార్మికులకు భరోసా



వెల్గటూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన): తెలంగాణలోని గల్ఫ్ కార్మికుల బతుకులకు భరోసా కోసం ఎన్.ఆర్.ఐ పాలసీ కావాలంటూ తెలంగాణ వ్యాప్తంగా తలపెట్టిన పాదయాత్ర జీ. డబ్ల్యూ. ఎ.సి వ్యవస్థాపకులు ధోని కిష్టయ్య కు మద్దతుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గల్ఫ్ కార్మికుల ముఖ్యనేతల బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుఊ సత్యం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల, రాయికల్,మేడిపల్లి, మల్యాల, వెల్గటూర్,మండలాల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## బహుజనులను నట్టేట ముంచిన సీఎం కేసీఆర్:బిజెపి

సారంగాపూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ బహుజన నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజానికి జరుగుతున్న తీవ్ర వివక్ష మరియు బహుజనులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం దళిత సమాజం కీలకపాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం దళితులకు ముఖ్యమంత్రి మూడు ఎకరాల భూమి అని నమ్మించి నట్టేట ముంచిన కేసీఆర్ భూమి ఇచ్చేది పోయి ఉన్న భూములను అభివృద్ధి పేరిట లాక్కుంటున్నారని మండిపడ్డారు. తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ తిరుమల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దీటి వెంకటేష్ బొమ్మకంటి ప్రమోద్ మోదిగం మల్లేష్ కసనవాదా శాంతయ్య జాలపల్లి సతీష్ ముద్దం సతీష్ జంగిలి జగన్ పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మధిర, డిసెంబర్ 28, ప్రజాపాలన :దేశం కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర గల పార్టీ కాంగ్రెస్‌దేనని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టికిశోర్ అన్నారు. లికాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాలి మధిర మండల పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ , జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల సమగ్రతను, మతసామరస్యాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. పౌరసత్వ బిల్లులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందన్నారు. భారత దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మున్సిపల్ కౌన్సిలర్, మును గోటి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, అద్దంకి రవి కుమార్, సర్పంచ్, పులి బండ్ల చిట్టిబాబు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు %ఎత్తీు% ఉద్దండు, ఆవుల కిరణ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తూమాటి నవీన్ రెడ్డి, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు %ఎశీతీుఎజుుశ్రీశ్రీఱ% సంటి, మండల గాంధీ పదం అధ్యక్షులు, బోడేపూడి గోపి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎస్కె జాంగిర్, మండల నాయకులు జింకల కోటేశ్వరరావు ఆదిమూలం శ్రీనివాస్, కోట డేవిడ్, బండారు



నరసింహారావు, నంవసాల రామకృష్ణ వైలవరపు చక్రి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## పలు వేడుకలలో పాల్గొన్న తుమ్మల

మధిర, డిసెంబర్ 28, ప్రజాపాలన :మండలంలోని ఆత్కూరు గ్రామం లో శ్రీనిధి విద్య సంస్థలు అధినేత అంజన బాబు గారి తోడల్లుడు కుమారుని అన్నప్రసన్న వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పుతు%శీ%బాక కృష్ణ ప్రసాద్ గారు, మొండితోక సుధాకర్ గారు, చేరుకురినాగార్జున, చుంచు విజయ్,పుచ్చకాయల వెంకట నారాయణ,కోమటిది శ్రీనివాసరావు, చావ రవి,దొండపాటి కృష్ణమూర్తి, యర్రగుంట రమేష్,మాదాల రామారావు, గద్దలకిట్టు, గట్టిగుండె చంటి, నందిపాటిచినబాబు, కటుకురి సంజయ్, పాల్గొన్నారు.

ఆత్కూరు గ్రామం లోని శ్రీనిధి విద్యాసంస్థ చైర్మన్ బి.అంజన్ బాబు గృహంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఘనస్వాగతం పలికిన జిల్లా నాయకులు మొండితోక సుధాకర్ రావు, చెరుకూరి నాగార్జున,చుంచు విజయ్, పుటుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, హరిబాబు.చావా రవి,కోమాటిడి శ్రీనివాస్,పి.వెంకటనారాయణ, పుల్లయ్య, మోష, తుమ్మల యువజన యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## 136వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బీరుపూర్, డిసెంబర్ 28 (ప్రజాపాలన): బీరుపూర్ మండలంలోని 136వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీరుపూర్ తుంగూర్ నరసింహులపల్లి కొల్వాయి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో గొప్ప సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ అని కులమతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వం అనే సిద్ధాంతంతో ముందుకు నడుస్తున్న పార్టీ అని పేర్కొన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మారమేష్ వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు ఎంపీటీసీలు ఆడెపు మల్లీశ్వరి తిరుపతి రంగు లక్ష్మణ్ పోసాని నవిన్ రావు గుడిసె జితేందర్ చేర్పురి శుభాష్ వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నివాసంలో 136వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**స్వతంత్రోద్యమ మరియు సెక్యూలర్ పార్టీ-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల, డిసెంబర్ 28 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణంలోని గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి నివాసంలో 136వ కాంగ్రెస్ పార్టీ అవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో ఉన్న అన్ని కులాలకు మతాలకు అతితంగా సెక్యులర్ పార్టీగా అభిర్భవించిందని అన్నారు. దళిత పేద బడుగు బలహీన వర్గాలను కలుపుకొని ప్రతి వర్గానికి న్యాయం చేసిన పార్టీ అని అన్నారు. తెరాస అధినేత సీఎం కేసీఆర్ పతనం మొదలైందని అక్రమ సంపాదన కపాడుకోవడానికి బిజెపికి జై.. కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ రైతు చట్టం బిల్లును వ్యతిరేకించి ఇప్పుడు సమర్ధిస్తున్నడని మండిపడ్డారు. రైతులను పక్కదారి పట్టించి మోసం చేస్తున్న కేసీఆర్ ను యావత్ తెలంగాణ ప్రజానీకం నమ్మవద్దని పాంహౌస్ లో నల్లధనం మూలుగుతుందని విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం బండ శంకర్ తాటిపర్తి దేవేందర్ రెడ్డి గాజుల రాజేందర్ నక్క జీవన్ కల్లెపల్లి దుర్గయ్య యూత్ అధ్యక్షుడు గుండ మధుకర్ బాపురెడ్డి రఘువీర్ గౌడ్ ధర రమేష్ నాగభూషణం బొల్లే శేఖర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అంశాల పట్ల అవగాహన కల్పించాలి

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి రాంబాబు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ) : ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా ధారూర్, కోటపల్లి, పూడూరు, దోమ, నవాబుపేట మండలాలలోని ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.రాంబాబు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో పేస్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాశ్యత వాహనమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వాహనం త్వరలోనే అన్ని జిల్లాలోని మండలాలకు మరిన్ని సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఎస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ రిజర్వు బ్యాంక్, నాబార్డ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో పే సంస్థ ద్వారా ఆర్థిక అ క్ష రా స్య త న ు పెంపొందిస్తుందిన్నామని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత లోపిస్తే ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ స్మరణికా మహంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అంశాల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ వి.శ్రావణ్ రెడ్డి, భరత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు 3 ఎకరాల భూమి కావాలి

**బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు పెద్దింటి నవీన్ కుమార్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 ( ప్రజాపాలన ) : సిఎం కేసిఆర్ దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని మాట ఇచ్చి మర్చారని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు పెద్దింటి నవీన్ కుమార్ విమర్శించారు.

సోమవారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి ఆదేశం మేరకు పట్టణ బిజెపి అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి సమక్షంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు పెద్దింటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లావణి భూములపై పూర్తి హక్కులు కావాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి మడమ తిప్పనని



పలు సమావేశాలలో చెప్పాడన్నారు. ఈ ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, నగర మరియు రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం రాములు, నర్సింలు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం మహిపాల్ రెడ్డి, అమరెందర్ రెడ్డి మహిళా మోర్చా కార్యదర్శి సూచరిత ప్యాట శంకర్, శ్రీదర్ రెడ్డి, రవి , యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు విజయ్ రాజు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3న కళాకారుల వనసమారాదన



మధిర, డిసెంబర్ 28, ప్రజాపాలన :జనవరి 3వ తేదిన మధిర సమీపంలోని ఆత్కూరు వద్ద గల అబ్బూరి రామకృష్ణ మామిడి తోటలో శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లా స్థాయి కళాకారుల వన సమారాధన కార్యక్రమం నిర్వహించబడును అని కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కృష్ణ ప్రసాద్ గారు,అధ్యక్షులు గద్ద సుబ్బారావు గారు, కార్యదర్శి గద్దం శ్రీనివాసరావు గారు తెలిపారు. కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టివి రెడ్డి, వనమా సూరి,చలసాని సుబ్బారావు, పల్లపొథు ప్రసాద రావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, పాల్గొన్నారులి

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



మధిర, డిసెంబర్ 28, ప్రజాపాలన :స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో మండల పరిధిలోని నిదానపురం గ్రామానికి చెందిన అమరవాది నర్సిరెడ్డికి ఈరోజు మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాస రావు చేతులమీదుగా బాధితునికి చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరూ ఉపయోగించుకోవాలని, సీఎం ఫండ్ చెక్కులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో నెలలోపే వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తర్ నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నిదానపురం సర్పంచ్ బాధ కృష్ణారెడ్డి, దని శెట్టి శంకర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని దీవించిన డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం



మధిర, డిసెంబర్ 28, ప్రజాపాలన :ఈ రోజు ఆత్కూరు శ్రీనిధి విద్యా సంస్థల అధినేత బట్టా అంజన్ బాబు గారి తోడల్లుని కుమారుని అన్నప్రసాన కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించిన ఖమ్మం %ఱజజదీ% చైర్మన్ శ్రీ కూరాకుల నాగభూషణం శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాగవరప్పాడు మాజీ సర్పంచ్ %ం%న్యాయవాది చావలి రామరాజు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దందా

మెదక్, డిసెంబర్ 28, :పత్తి కొనుగోళ్లలో దళారుల దందా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. జిన్నింగ్ మిల్లుల యజమాన్యాలు, దళారులు కుమ్మక్కై రైతుల శ్రమను గద్దల్లా తన్నుకుపోతున్నారు. తేమ శాతం పేరిట దోచుకుంటున్నారు. మద్దతు ధర కంటే తక్కువ రేటును చెల్లిస్తున్నారు. రైతులకు సాకులు చెబుతున్న మిల్లుల యాజమానులు.. దళారుల ద్వారా వచ్చే పత్తిని మాత్రం నేరుగా కొనుగోలు చేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంగారెడ్డి జిల్లాలో పత్తిని కొనుగోలు చేయడానికి మార్కెటింగ్ శాఖ 15 కేంద్రాలను నవంబర్‌లో ప్రారంభించింది. 8 శాతం నుంచి 12 శాతం లోపు తేమ కలిగిన పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం విధించిన నిబంధనలు దళారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలకు వరంగా మారాయి. రైతన్నలు అద్దె వాహనాల్లో జిన్నింగ్ మిల్లుల వద్దకు తీసుకొచ్చిన పత్తిని తేమ శాతం సరిగ్గా లేదంటూ ముందుగా తిరస్కరిస్తున్నారు. ఫలితంగా మిల్లుల వద్దే రైతులు రెండు, మూడ్రోజుల పాటు నిరీక్షించాల్సి వస్తున్నది. దాంతో రైతుల నుంచి వాహనదారులు వెయిటింగ్ చార్జీలను వసూలు చేస్తున్నారు. ఒక్కో వాహనానికి వెయిటింగ్ చార్జీల కింద రోజుకు రూ.1500 నుంచి రూ.2 వేల వరకు తీసుకుంటున్నారు. దాంతో పత్తి రైతులపై మరింత భారం పడుతున్నది. ఈ క్రమంలో జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి నిరీక్షించలేని రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. తక్కువ ధరకే విక్రయించి నష్టపోతున్నారు. రైతు నుంచి క్వింటాలుకు రూ.5100కు కొనుగోలు చేస్తున్న దళారులు జిన్నింగ్ మిల్లుల యజమానులతో కుమ్మక్కై ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం క్వింటాలుకు రూ.5825కు విక్రయిస్తున్నారు. ఇలా క్వింటాల్ పత్తిపై రూ.600 నుంచి రూ.750 వరకు సంపాదిస్తున్నారు. ఇందులో దళారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు సగం – సగం పంచుకుంటున్నారనే ఆరోపణలు న్నాయి. జిల్లాలోని దాదాపు అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద దళారులు ఇలాగే యథేచ్ఛగా దందా చేస్తున్నప్పటికీ మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. 15 పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు మొత్తం 2,28,852 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. సదాశివపేట, రాయికోడ్, జోగిపేట, వట్‌పల్లి, నారాయణఖేడ్ మండలాల పరిధిలో మొత్తం 15 జిన్నింగ్ మిల్లులకు పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |

# ‘ఆంకిలోసింగ్ స్పాండిలైటిస్’కు హోమియోకేర్



మన శరీరంలో సహజంగా ఉన్న రక్షణ వ్యవస్థ– సూక్ష్మ క్రిములు, జబ్బుల నుంచి కాపాడుతూంటుంది. కానీ ఒక్కోసారి పొరబడి, ఏకంగా మన శరీర భాగాలపై దాడి చేస్తుంది. దీని ఫలితమే రకరకాల ఆటోఇమ్యూన్ సమస్యలు. ఈ కోవకు చెందినదే ‘ఆంకిలోసింగ్ స్పాండిలైటిస్’. సాధారణంగా వెన్ను సమస్యలు– వెన్నుపూసలు అరిగి పోవడం, వాటి మధ్యలో ఉండే డిస్కులు దెబ్బతినడం వలన వస్తాయి. కానీ ఈ సమస్య మాత్రం వెన్ను దగ్గరలోని కణజాలంపై రోగనిరోధక వ్యవస్థ దాడి చేయడం వలన సంభవిస్తుంది. ముఖ్యంగా ఇన్ఫ్లమేషన్ ప్రభావంతో వెన్నెముక బిరుసుగా మారడాన్ని ‘ఆంకిలోసింగ్ స్పాండిలె ౖటిస్’ అంటాము. ఈ సమస్య సాధారణంగా 15 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు వారిలో కనబడుతుంది. ఇది స్త్రీల కంటే పురుషులలో 3 రెట్లు అధికంగా వచ్చే అవకాశం ఉంది. ఎప్పుడైతే వెన్నెముక దగ్గర కణజాలం ‘ఫైబ్రోసిన్’కు గురవుతుందో లేదా వెన్నెముక అసాధారణంగా పెరిగి వెన్నుపూసలు ఒకదానికొకటి కలసిపోవడం జరుగు తుందో– అప్పుడు వెన్నెముక సహజ కదలికలు కోల్పోయి ఒక గట్టి ‘బొంగు కర్ర’లా తయారవుతుంది. దీనినే వైద్య పరిభాషలో ‘బ్యాంబూస్పైన్’ అంటాం.

కారణాలు: జన్యుపరమైన కారణాలు– ముఖ్యంగా ‘ఆంకిలోసింగ్ స్పాండిలైటిస్’ వ్యాధితో బాధపడేవారు 90% హెచ్ఎల్ఏబి27 అనే జన్యువును కలిగి ఉంటారు.

లక్షణాలు: సాధారణం నుంచి అతి తీవ్రమైన స్థాయి నడుమునొప్పితో పాటు, తుంటి కీళ్ళలో, పిరుదులలో నొప్పి ఉండవచ్చు.

‘వెన్నెముక’లోని వెన్నుపూసలు ఒకదానికొకటి కలిసిపోవడం ద్వారా నడుము, తుంటి ప్రాంతము, మెడ భాగాలు బిగువుగా మారి సాధారణ కదలికలకు ఆటంకం కలుగుతుంది.

వెన్నెముకను మాత్రమే కాకుండా కాళ్ళు, చేతులలోని కీళ్ళు, గుండె కవాటాలు, ఊపిరితిత్తులు మొదలయిన వాటిపై కూడా ప్రభావం చూపిస్తుంది.

40 % ఈ సమస్యతో బాధపడేవారిలో కంటికి సంబంధించిన దుష్ఫలితాలు మొదలవుతాయి. కళ్ళు ఎర్రగా మారడం, వెలుతురు చూడలేకపోవడం, కొన్ని సందర్భాలలో కంటి చూపు మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

దుష్ఫలితాలు: వెన్నుపూసలు ‘ఆస్టియోపోరోసిస్’కు గురి కావడం వలన వెన్నెముక ఫ్రాక్చర్లు సంభవిస్తాయి. వెన్నెముక నుంచి వచ్చే నరాలు ఒత్తిడికి గురవడం వలన కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, సూదులు గుచ్చినట్లుగా ఉండడం, సత్తువ కోల్పోవడం

శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు నొప్పిని నివారించే మందులు ఎక్కువగా తీసుకోవడం వలన కిడ్నీ సమస్యలు తలెత్తుతాయి.

హోమియోకేర్ ఇంటర్నేషనల్ చికిత్స: ‘ఆంకిలోసింగ్ స్పాండిలైటిస్’ దీర్ఘకాలిక సమస్య. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించిన వెంటనే వైద్యం చేయడం ద్వారా వెన్నెముక దెబ్బ తినకుండా కాపాడుకునే వీలుంది. కాన్స్టిట్యూషనల్ హోమియో వైద్య విధానం ద్వారా కేవలం రోగి యొక్క వ్యాధి లక్షణాలుగా చెప్పబడే నొప్పి, తిమ్మిరి, మంటలను తగ్గించడమే కాకుండా, రోగి యొక్క మానసిక, శరీర తత్వాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా, వ్యాధి యొక్క ముఖ్య కారణాన్ని గుర్తించడం జరుగుతుంది. తద్వారా జెనెటిక్ కాన్స్టిట్యూషనల్ సిమిలిమం వైద్య విధానంలో అందించే చికిత్సతో ‘ఆంకిలోసింగ్ స్పాండిలైటిస్’ వ్యాధిని నియంత్రింపజేయడం లేదా వ్యాధి తీవ్రతను మందుతో అదుపులో ఉంచడం ద్వారా వ్యాధి యొక్క దుష్ఫలితాలను దరిజేరకుండా చూసే అవకాశం ఉంది.

## ఇంట్లోనే హెయిర్ కండిషనర్!



ఒక టేబుల్ స్పూన్ కోకో బటర్‌ను కరిగించి, అందులో ఒక టేబుల్ స్పూన్ ఆల్మండ్ ఆయిల్, కొన్ని చుక్కలు లావెండర్ ఆయిల్‌ను కలపితే కండిషనర్ తయారవుతుంది. ఈ కండిషనర్ హెయిర్ డామేజ్‌ను అరికడుతుంది. కోకో బటర్ జుత్తుకు కావాల్సినంత మాయిశ్చరైజర్‌ను అందిస్తుంది కాబట్టి ఊడిపోయే ప్రమాదం ఉండదు.

నాలుగు టేబుల్ స్పూన్ల అలోవెరా రసంలో నిమ్మకాయ పిండి, ఆ మిశ్రమంలో ఐదు చుక్కలు పెప్పర్‌మింట్ ఆయిల్ కలపాలి. దాన్ని జుత్తుకు రాసుకున్న తర్వాత ఐదు నిమిషాలాగి గోరువెచ్చని నీటితో తలను శుభ్రం చేసుకోవాలి.

తేనెలో కొబ్బరి నీళ్లు కలిపితే... అది మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. ఈ కండిషనర్‌ను జుత్తుకు రాసుకుని, 20 నిమిషాల తర్వాత శుభ్రంగా కడుక్కుంటే ఫలితం కనిపిస్తుంది.

కోడిగుడ్డు సొన కూడా మంచి కండిషనరే. రెండు గుడ్ల సొనను గిన్నెలో పోసి, అందులో నాలుగు టేబుల్‌స్పూన్ల తెల్ల వెనిగర్, రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, తేనె కలిపితే కండిషనర్ సిద్ధం. ఈ ఎగ్ కండిషనర్‌ను జుత్తుకు పట్టించిన 20 నిమిషాల తర్వాత నీటితో శుభ్రం చేస్తే వెంట్రుకలు మృదువుగా, మెరుస్తూ తళతళ లాడుతాయి.

జుత్తు రాలకుండా, మృదువుగా ఉండేందుకు కండిషనర్లను వాడుతుంటారు. అయితే మార్కెట్లో దొరికే కండిషనర్లలో రసాయనాలుంటాయి. వాటివల్ల హెయిర్ డామేజ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇంట్లోనే హెయిర్ కండిషనర్లను తయారుచేసుకుంటే మేలు.

# జుట్టు రాలకుండా...



వెంట్రుకల చివర్లు చిట్లడం, చుండ్రు సమస్య, జుట్టు పలచబడిపోవడం లేదా పొడిబారడంవంటి సమస్యలు వేసవిలోఎక్కువగా వేధిస్తుంటాయి. ఈ సమస్యలను అధిగమించడానికి, వెంట్రుకలు రాలకుండా ఉండడానికి వెల్లుల్లి షాంపు బాగా పనిచే స్తుంది. అదెలాగో తెలుసుకుందామా...

వెల్లుల్లి షాంపు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

దీనివల్ల శిరోజాలు కూడా బాగా పెరుగుతాయి.

వెల్లుల్లిలో యాంటీబయాటిక్ లక్షణాలు ఉండడంతో జుట్టు రాలకుండా పరిరక్షిస్తుంది.

దీనివల్ల వెంట్రుకలు బలంగా, పటిష్ఠంగా తయారవుతాయి.

మాడుతోపాటు వెంట్రుకలు కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటాయి.

వెంట్రుకలు పొడిబారడాన్ని వెల్లుల్లి షాంపు తగ్గిస్తుంది.

వేసవిలో తరచూ తలెత్తే మాడు దురదను కూడా పోగొడుతుంది.

మాడు ఆరోగ్యంగా ఉంటే వెంట్రుకల కుదుళ్లు కూడా బలంగా ఉండి జుట్టు రాలదు.

వెంట్రుకలు చిట్లకుండా వెల్లుల్లి కాపాడుతుంది. తలపై వెంట్రుకలు కూడా పలచబడవు.

వెల్లుల్లి మాడులో రక్తప్రసరణ సరిగా జరగడానికి సహకరిస్తుంది. ఫలితంగా మాడులోని కలుషిత పదార్థాలు జుట్టు కుదుళ్ల నుంచి బయటకు పోతాయి. శిరోజాలు మెరుస్తుంటాయి.

ఆరోగ్యకరమైన కుదుళ్ల వల్ల వెంట్రుకలు కూడా బలంగా, పటిష్ఠంగా ఉంటాయి.

శిరోజాలు దెబ్బతినకుండా కూడా వెల్లుల్లి కాపాడుతుంది.

వెల్లుల్లి షాంపు

కావలసినవి: తాజా వెల్లుల్లి రెబ్బలు–15, ఆలివ్ ఆయిల్– ఒక టీస్పూను, పిప్పరమెంట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్– ఒక్కొక్కటీ ఐదేసి చుక్కలు, ఒక బాటిల్ షాంపు (ఆర్గానిక్ షాంపు అయితే మంచిది).

తయారీ: వెల్లుల్లి రెబ్బల్ని నీళ్లతో శుభ్రంగా కడగాలి. తర్వాత వాటిని పేస్టులా చేయాలి. ఈ పేస్టులో కొద్దిగా నీళ్లు కలిపి బ్లెండర్‌లో వేయాలి. దాంతో మెత్తటి క్రీములా తయారవుతుంది. అందులో ఒక టీస్పూను ఆలివ్ ఆయిల్, పిప్పర్‌మెంట్, టీ ట్రీ ఆయిల్స్‌ను రెండేసి చుక్కల చొప్పున వేసి కలపాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని షాంపులో వేస్తే వెల్లుల్లి షాంపూ రెడీ. ఈ షాంపును గాలిచొరబడని బాటిల్‌లో పోసి భద్రపరచాలి. తలస్నానం చేసేటప్పుడు రెగ్యులర్ షాంపులను పక్కనపెట్టి, వెల్లుల్లి షాంపును వాడాలి. వారంలో రెండు మూడు సార్లు దీనితో తలస్నానం చేస్తే ఫలితం ఉంటుంది.

# జుట్టు గుట్టు!

‘జుట్టు ఉన్నమ్మ ఏ కొప్పు పెట్టినా అందమే!’ ఈ నానుడి గుర్తు చేస్తే...‘అంతేసి జుట్టు మాకేం అవసరం లేదు! కనీసం ఉన్న వెంట్రుకలు ఊడకుండా ఉంటే అదే పది వేలు!’ అని ఓ దండం పెట్టేస్తున్నారు ఇప్పటి అమ్మాయిలు. వెంట్రుకల గురించిన మహిళల బెంగలన్నిటినీ తీర్చే వైద్య కథనం!

సమ్మర్ హెయిర్ కేర్!

ఎండలో వెళ్లేటప్పుడు తలకు స్కార్ఫ్ కట్టుకోవాలి, లేదా క్యాప్ పెట్టుకోవాలి. సన్‌స్క్రీన్ స్ప్రే వాడాలి. ప్రతి 90 నిమిషాలకూ వెంట్రుకలకు స్ప్రే చేసుకోవాలి. నీళ్లు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్‌కు గురై వెంట్రుకలు పొబిబారి పీచులా తయారవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే రోజుకి 10 గ్లాసుల నీళ్లు తాగాలి.

చమట వల్ల తలలో ఇన్‌ఫెక్షన్లు తలెత్తకుండా ఉండాలంటే రోజు విడిచి రోజు తలస్నానం చేయాలి.

జిడ్డు వెంట్రుకలు ఉన్నవాళ్లు ఈ కాలంలో వెంట్రుకలకు నూనె పూయడం మానుకోవాలి.

జుట్టులో ఏ కొంచెం తేడా కనిపించినా తెగ కంగారు పడిపోతాం! వెంట్రుకల చివర్లు చిట్లితే గుండెల్లో గుబులు మొదలవుతుంది. దువ్వెనతోపాటు నాలుగు వెంట్రుకలు ఊడివస్తే ఏకంగా గుండె పగిలి పోతుంది. నిజమే మరి! ఆకర్షణీయంగా కనిపించేలా చేయడంలో వెంట్రుకల పాత్ర ప్రధానం కాబట్టి ఆ మాత్రం కంగారు సహజమే! అయితే నిజానికి ఇలాంటి భయాల్లో చాలావరకూ అర్థం లేనివే! వెంట్రుకలు, వాటి తత్వాలు, వాటి మీద ప్రభావం చూపించే అంశాల మీద అవగాహన ఉంటే సమస్య అవునో, కాదో గ్రహించవచ్చు, ఒకవేళ సమస్య ఉంటే దాన్ని సమర్ధంగా సరిదిద్దుకోనూవచ్చు.

పోషకాహారలోపం ప్రధానం

వెంట్రుకల సమస్యలకు ప్రధాన కారణం పోషకాహారలోపం. ప్రతి మహిళలోనూ ఈ లోపం ఎంతో కొంత ఉంటూ ఉంటుంది. కుటుంబానికంతటికీ తినిపించి, తాము తినడం నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు మహిళలు. దీనికితోడు ప్రతి నెలా నెలసరి ద్వారా జరిగే రక్త నష్టం భర్తీ కాదు. ఫలితంగా వాటి ప్రభావం వెంట్రుకల మీద తప్పనిసరిగా పడుతుంది. వెంట్రుకలు పలుచబడడం, ఊడిపోవడం, నిర్జీవంగా తయారవడం లాంటి సమస్యలన్నీ కనిపిస్తాయి.

వెంట్రుకలు ఊడుతుంటే?

వెంట్రుకలు ఊడటానికి పోషకాహారలోపం ఒక్కటే కారణమైతే, దాన్ని సరిదిద్దితే సమస్య తొలగిపోతుంది. అలా జరగలేదంటే, అందుకు వేరే కారణాలు అయి ఉండొచ్చు. అవేంటంటే...

వంశపారంపర్య బట్టతల: బట్టతల పురుషులతోపాటు కొందరు స్త్రీలకూ వంశపారంపర్యంగా సంక్రమిస్తుంది. ఇలాంటి వారికి 18 ఏళ్ల వయసు నుంచీ వెంట్రుకలు ఊడడం మొదలై 35 ఏళ్ల లోపు తల ముందు భాగంలో బట్టతల వచ్చేస్తుంది.

థైరాయిడ్: హైపో, హైపర్... రెండు థైరాయిడ్ సమస్యల్లోనూ వెంట్రుకలు రాలడం జరుగుతుంది.

పిసిఓడి: పాలీసిస్టిక్ ఒవేరియన్ సింగ్రోమ్ రుగ్మతకు లోనయినప్పుడు హార్మోన్లలో జరిగే అసమతౌల్యం వల్ల వెంట్రుకలు రాలతాయి.

గర్భం: ప్రసవం తర్వాత శరీరంలో పెరిగి తరిగే హార్మోన్లు, తల్లిగా కొత్త బాధ్యతతో ఒత్తిడికి లోనవడం, నిద్ర తగ్గడం వల్ల ఈ దశలో వెంట్రుకలు ఊడొచ్చు.

హెయిర్ ఎక్స్‌టెన్షన్స్: బరువైన విగ్గులు, సవరాలు వాడటం వల్ల వెంట్రుకల మీద ఒత్తిడి పడి ఊడిపోతాయి.

హెయిర్ ట్రీట్మెంట్లు: తరచుగా డైయింగ్, స్ట్రయిటెనింగ్ మొదలైన బ్యూటీ ట్రీట్మెంట్లను వాడుతూ ఉన్నా జుట్టు రాలిపోవచ్చు.

తలలో పుండ్లు: తలలో చుండ్రు పెరిగిపోయి పుండ్లు ఏర్పడినా, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల వల్ల వెంట్రుకలు రాలిపోవచ్చు.

అలోపేసియా: పేను కొరుకుడు వల్ల కూడా వెంట్రుకలు రాలిపోతాయి.

హెయిర్ స్టయిల్స్: వెంట్రుకలను బిగుతుగా వెనక్కి లాగి కట్టే ‘పోనీ టెయిల్’ హెయిర్ స్టయిల్, వెంట్రుకలను బిగుతుగా పట్టి ఉంచే క్లిప్పుల వల్ల వెంట్రుకలు ఊడతాయి. వంశపారంపర్యంగా సంక్రమించిన బట్టతల మినహా, మిగతా సమస్యలన్నిటినీ కాలంతోపాటు, సమర్థమైన చికిత్సలతో సరిద్దితే వెంట్రుకలు ఊడడం తగ్గి, తిరిగి చక్కగా పెరుగుతాయి.

ఎన్ని వెంట్రుకలు?

రోజుకి 50 నుంచి 100 వెంట్రుకలు రాలడం సర్వసాధారణం. అలా రాలుతూ పోతే ఇక తల మీద వెంట్రుకలే మిగలవని భయపడవలసిన అవసరం లేదు. రాలే వెంట్రుకలు రాలుతూ ఉంటే కొత్త వెంట్రుకలు పుడుతూ, పెరుగుతూ ఉంటాయి. అయితే ప్రతి రోజూ రాలే వెంట్రుకల్ని లెక్కపెట్టుకుండూ ఉండలేం కాబట్టి, వెంట్రుకలు అవసరానికి మించి రాలుతున్నాయో, లేదో తెలియాలంటే ఓ విషయాన్ని గమనించాలి. ఎప్పుడూ ఒకే పరిమాణంలో రాలుతున్న వెంట్రుకలు హఠాత్తుగా కుచ్చులుగా రాలడం మొదలుపెడితే, అప్పుడు సమస్యగా గుర్తించాలి. మన చర్మం, గోళ్లకులాగే వెంట్రుకలు కూడా పాతవి ఊడి కొత్తవి పుడుతూ ఉంటాయి. అలా పుట్టి పెరిగే క్రమం మూడు దశల్లో సాగుతుంది. అవే... అనాజెన్, కెటాజెన్, టీలోజెన్.

అనాజెన్: ఇది వెంట్రుకలు పెరిగే దశ. తల మీద ఈ దశలో ఉన్న కొన్ని వెంట్రుకలు 3 నుంచి 5 ఏళ్లపాటు పెరుగుతూనే ఉంటాయి. సుమారుగా నెలకు ఒక సెంటీమీటరు వరకూ వెంట్రుకలు పెరగొచ్చు. కొందరికి ఈ వేగం ఇంకొంత ఎక్కువగా ఉంటుంది. ఎటువంటి శిరోజాల సమస్యలు, అనారోగ్యాలు, పోషకాహారలోపాలు లేకపోతే వెంట్రుకలు పూర్తి స్థాయిలో పెరుగుతాయి.

కెటాజెన్: ఇది ఇంటర్మీడియట్ స్టేజ్. ఈ దశలో పూర్తి స్థాయి వరకూ పెరిగిన కొన్ని వెంట్రుకలు ఇక పెరగకుండా ఆగిపోతాయి. ఈ దశ కొన్ని వారాల వరకూ కొనసాగుతుంది.

టీలోజెన్: ఇది విశ్రాంతి దశ. రెండు నుంచి మూడు నెలల వరకూ ఉండే ఈ దశ చివర్లో వెంట్రుకలు ఊడిపోతాయి. తిరిగి వాటి స్థానంలో కొత్త వెంట్రుకలు పెరగడానికి అనాజెన్ దశకు వెంట్రుకలు చేరుకోవాలి. ఇలా ఈ మూడు దశలూ ఒకదాని తర్వాత ఒకటిగా తిరుగుతూనే ఉంటాయి.

తల మీదున్న వెంట్రుకల్లో 90% అనాజెన్ దశలో ఉంటే, మిగతా 10% టీలోజెన్ దశలో ఉంటాయి. అయితే వంశపారంపర్యగా బట్టతల సంక్రమించినవారిలో టీలోజెన్ దశకు చేరుకున్న కొన్ని వెంట్రుకలు తిరిగి కెటాజెన్ దశకు చేరుకోకపోవచ్చు. అలాగే పెరిగే వయసు కారణంగా కూడా ఇలా జరగవచ్చు. ఇలాంటప్పుడు తల పలచబడుతుంది. ఒకవేళ ఈ రెండు కారణాలు మినహా తల పలుచబడిందంటే, తల మీద నిర్దిష్ట ప్రదేశంలో 50% వెంట్రుకలు ఊడిపోయాయని అర్థం. అంత శాతం ఊడిపోయినప్పుడు మాత్రమే వెంట్రుకలు ఊడిపోతున్నట్టు గ్రహింపుకొస్తుంది.

చివర్లు చిట్లడం

పోషకాహారలోపం, కాలుష్యం, ఎండ, గాలులు... వల్ల వెంట్రుకల చివర్లు చిట్లు తాయి. ఇలాంటప్పుడు కత్తెరతో చివర్లను కత్తిరించి, లోపాన్ని సరి చేసుకోవాలి.

బాల నెరుపు

టీనేజర్లలో తెల్ల వెంట్రుకలు రావడం ఈ మధ్య కాలంలో సర్వసాధారణమైంది ఇందుకు కారణం... వంశపారంపర్యం, వాతావరణ మార్పులు, కాలుష్యం, ఆహారం ద్వారా శరీరంలోకి చేరే రసాయనాలు. వెంట్రుకలలో మెలనిన్ ఉత్పత్తి తగ్గితే వెంట్రుకలు తెల్లబడతాయి. అలోపేసియా తర్వాత పెరిగే వెంట్రుకలు కూడా మొదట తెల్లగా పెరిగి తర్వాత నల్లగా మారతాయి. విటిలిగో (బొల్లి) ఉన్న వాళ్లలో కూడా తల మీద బొల్లి ఉన్న ప్రదేశంలో వెంట్రుకలు తెల్లగా మారిపోతాయి.

వెంట్రుకలు ఆరోగ్యంగా!

శరీరంలో ఎలాంటి చెడు జరిగినా ఆ ప్రభావం వెంట్రుకల్లో ప్రతిబింబిస్తుంది. శరీరానికి సరిపడా పోషకాలు అందకపోయినా ఆ ప్రభావం వెంట్రుకల మీద పడుతుంది. ఆహారం ద్వారా చేరే పోషకాలను శరీరం ప్రధాన అంతర్గత అవయవాల కోసం కేటాయిస్తుంది. వాటిలో ఖర్చయిపోగా



మిగిలినవి మాత్రమే వెంట్రుకలు, గోళ్లకు వెళ్తాయి. ఒకవేళ సరిపడా పోషకాలు తీసుకోకపోతే వెంట్రుకల మీద ఆ ప్రభావం పడి, రాలిపోతూ ఉంటాయి. కాబట్టి వెంట్రుకలు ఆరోగ్యంగా ఉండాలంటే, పోషకాహారంతోపాటు, విటమిన్ ఇ, డి, సి, బి – కాంప్లెక్స్ సక్రమంగా, సరిపడా అందేలా చూసుకోవాలి. ఇందుకోసం తాజా ఆకుకూరలు, కూరగాయలు, మాంసకృత్తులు సరిపడా అందించాలి. అలాగే వెంట్రుకలను శుభ్రంగా ఉంచుకోవాలి. వాతావరణ మార్పుల ప్రభావానికి లోనవకుండా, కాలుష్యం బారిన పడకుండా చూసుకోవాలి.

ఇవికూడదు!

వెంట్రుకలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. అవేంటంటే....

క్లోరిన్ కలిపిన స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వెళ్లేముందు మంచినీళ్లతో తలస్నానం చేసి క్యాప్ పెట్టుకోవాలి. ఈత కొట్టిన తర్వాత చివర్లో మళ్లీ మంచి నీళ్లతో తలస్నానం చేయాలి.

తలకు వేడి లేదా చల్లని గాలి పదే పదే తగలకుండా చూసుకోవాలి.

హెయిర్ డ్రయ్యర్, స్ట్రయిటెనర్‌లు తరచుగా వాడకూడదు.

హార్ష్ షాంపూలు వాడకూడదు.

అపోహలు – వాస్తవాలు

నూనెతో వెంట్రుకలు పెరుగుతాయి!

ఇది అపోహ. నూనె వాడకపోయినా వెంట్రుకలు పెరుగుతాయి. వెంట్రుకల పెరుగుదల జన్యుపరంగా సంక్రమించిన లక్షణం మీద ఆధారపడి ఉంటుంది. వెంట్రుకలు పొడిబారినా, మెత్తగా తయారవ్వాలన్నా తలస్నానానికి అరగంట ముందు వెంట్రుకలకు నూనె పట్టించి మసాజ్ చేసి తలస్నానం చేయాలి. ఇందుకోసం తలనూనెను వాడొచ్చు.

హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు రాలుతుంది!

ఇది కూడా అపోహే! జుట్టు రాలడానికి హెల్మెట్ ధరించడం కారణం కాదు. హెల్మెట్ పెట్టుకోవడం వల్ల తలలో చమట పట్టి, చుండ్రు ఎక్కువై, దాని వల్ల పుండ్లు పడి వెంట్రుకలు రాలే అవకాశం ఉంటుంది. అంతేగానీ తలను శుభ్రంగా ఉంచుకున్నంతకాలం హెల్మెట్ పెట్టుకున్నా వెంట్రుకలు రాలవు.

చిట్కాలు పాటిస్తే వెంట్రుకలు పెరుగుతాయి!

ఎన్ని చిట్కాలు పాటించినా అవి వెంట్రుకలను మెత్తగా మారుస్తాయే తప్ప పెరగడానికి ఏ విధంగానూ ఉపయోగపడవు.

## కురుల కోసం మాస్క్



చలికాలంలో జుట్టు పొడిబారిపోవడం అందరికీ ఎదురయ్యే ప్రధానమైన సమస్య. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే జుట్టు ఊడిపోవడం ఖాయం. దీని కోసమే చాలా సింపుల్ చిట్కాలు ఉన్నాయి. వీలుంటే ఒక్కసారి ట్రై చేయండి...

కొబ్బరి నూనె మాస్క్

ఇంట్లో అందుబాటులో ఉండే కొబ్బరి నూనె చాలు. జుట్టుకు ఇంతకు మించిన నేస్తం ఎక్కడ ఉంటుంది? రెండు టేబుల్‌స్పూన్ల కొబ్బరినూనెలో పాలు కలిపి ఆ మిశ్రమాన్ని తలకు రాయండి. ఓ మూడు గంటల తర్వాత తలస్నానం చేయండి. ఇలా కొన్నాళ్లు చేస్తే జుట్టు రాలే సమస్య కూడా తగ్గుతుంది.

ఆలివ్ ఆయిల్ మాస్క్

మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్‌నూనెలో మూడు కోడిగుడ్డు సొనలను కలిపి ఆ మిశ్రమాన్ని తలకు పట్టించండి. ఓ గంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయండి. కోడిగుడ్డు సొన జట్టు పొడిబారకుండా కాపాడుతుంది.

ఆలివ్–బనానా మాస్క్

అరటిపండుకు కూడా జట్టు సమస్యలను పోగొట్టే గుణాలు ఉన్నాయి. రెండు టేబుల్‌స్పూన్ల నూనె, అరటిపండు గుజ్జు, యోగర్ట్ కలిపి తలకు రాయండి. గంట తర్వాత షాంపు చేయండి. అరటిపండులో పొటాషియం, యోగర్ట్‌లో ఉండే లాక్టిక్ యాసిడ్ జుట్టు పాడవకుండా కాపాడతాయి.

## తెల్లజుట్టు రాకుండా...

ఇటీవల కాలంలో చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా చాలామందికి తొందరగా వెంట్రుకలు నెరసిపోతున్నాయి. దాంతో నలుగురిలో తిరగడానికి మొహమాటపడుతుంటారు. ఈ సమస్యను అధిగమించడానికి కొన్ని వంటింటి చిట్కాలు ఉన్నాయి. అవి:

ఉసిరి పొడి తీసుకుని అందులో కొద్దిగా నిమ్మరసం వేసి, పేస్టులా చేసి మాడు మీద రాయాలి. ఈ పేస్టును కొన్ని రోజుల పాటు తలకు రాసుకుంటే తెల్ల వెంట్రుకలు పోతాయి. ఉల్లిపాయ పేస్టు తెల్లవెంట్రుకల మీద బాగా పనిచేస్తుంది. కాకపోతే ఈ పేస్టును మాడుకు పట్టించి పూర్తిగా ఆరిపోయే వరకూ అలాగే ఉంచాలి. ఉల్లిపాయ పేస్టు వాసనపోయేలా షాంపుతో తలను బాగా రుద్దాలి. కొబ్బరినూనెలో కొద్దిగా నిమ్మరసం పిండి దాన్ని మాడుకు రాసుకుంటే మంచిది. తెల్ల వెంట్రుకల మీద ఇది మంచి ప్రభావం చూపిస్తుంది. శిరోజాలను అందంగా, కాంతివంతంగా కూడా చేస్తుంది.

క్యారట్ జ్యూసు ఆరోగ్యానికి మంచిది. క్యారట్ డ్రింకు రుచిగా ఉంటుంది. తెల్ల వెంట్రుకలున్న వారు నిత్యం ఒక గ్లాసు క్యారట్ జ్యూసు తాగాలి. నువ్వులను మెత్తగా చేసి అందులో బాదం ఆయిల్ వేసి పేస్టులా చేయాలి. ఈ పేస్టును కొన్ని వారాల పాటు మాడుకు రాసుకోవాలి. ఇలా చేస్తే జుట్టు నల్లగా మారుతుంది.





# యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాలో టాలెంటెడ్ యువ హీరో..!



టాలీవుడ్ లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ ను మొదలు పెట్టిన శ్రీ విష్ణు.. విభిన్నమైన సినిమాలలో విలక్షణమైన పాత్రల్లో సహజంగా నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హీరోగా మారిన తర్వాత 'అప్పట్లో ఒకడుండేవాడు' 'మెంటల్ మదిలో' 'నీది నాదీ ఒకే కథ' 'బ్రోచేవారెవరురా' వంటి విజయవంతమైన సినిమాలతో ప్రేక్షకుల్లో తనదైన ముద్ర వేసుకున్నాడు శ్రీవిష్ణు. హీరోగా నిలదొక్కుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ హిట్ ఫ్లాప్ లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే హసిత్ గోలి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరియు అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్స్ కలిసి నిర్మిస్తున్న 'రాజ రాజ చోర' సినిమాని చివరి దశకు తీసుకొచ్చిన శ్రీవిష్ణు.. మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ వారు నిర్మిస్తున్న సినిమాని కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. అలానే ఇటీవలే స్టార్ట్ చేసిన 'గాలి సంపత్' సినిమా షూటింగ్ 80శాతం కంప్లీట్ చేసాడు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి సమర్పిస్తూ స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి అనీష్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు శ్రీవిష్ణు. లక్కీ మీడియా బ్యానర్ లో బెక్కం వేణుగోపాల్ నిర్మించనున్న ఓ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాలో శ్రీ విష్ణు నటించనున్నాడు. ఈ చిత్రంతో ప్రదీప్ వర్మ అల్లూరి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ఇందులో శ్రీ విష్ణు ఇంతకముందు నటించని డిఫరెంట్ రోల్ లో కనిపించనున్నాడని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్ ని 2021 ప్రారంభంలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారు. ఇకపోతే ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూర్చనుండగా.. శివేంద్ర సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించనున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి. ఏదేమైనా 2019లో 'తిప్పారా మీసం' సినిమా ఫ్లాప్ తర్వాత మరో సినిమాని రిలీజ్ చేయని శ్రీ విష్ణు.. 2021లో నాలుగు క్రేజీ ప్రాజెక్ట్స్ తో రాబోతున్నాడన్నమాట.

## టాలెంటెడ్ బ్యూటీకి బిగ్ ఛాన్స్ !



టాలెంటెడ్ బ్యూటీ నివేదా థామస్ టాలీవుడ్ లో చిన్న సినిమాలతో ఎంట్రీ ఇచ్చి తక్కువ కాలంలోనే మంచి నటి నటి అని పేరు తెచ్చుకుని యంగ్ హీరోల సరసన వరసగా అవకాశాలు పొందినా%ా% అలాగే స్టార్ హీరో ఎన్టీఆర్ తో జై లవకుశ సినిమాలో కూడా నటించినా.. నివేదాకి స్టార్ డమ్ మాత్రం రాలేదు. దానికితోడు ఆ తరువాత బిగ్ స్టార్ హీరోల సరసన కూడా అవకాశాలు సంపాదించలేకపోయింది. ఎన్టీఆర్ లాంటి హీరోతో హీరోయిన్ గా నటించినా.. ఆ సినిమాలో మల్టిపుల్ హీరోయిన్లు ఉండటంతో నివేదా థామస్ కి సోలో హీరోయిన్ గా గుర్తింపు రాలేదు. అయితే తెలుగులో స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు రావట్లేదు అని అర్ధం చేసుకున్న నివేదా, తమిళం పై ఫుల్ ఫోకస్ పెట్టి.. అక్కడ మంచి అవకాశాలనే అందుకుంటుందట. తాజాగా కార్తి హీరోగా రానున్న యాక్షన్ డ్రామాలో నివేదా థామస్ కు హీరోయిన్ గా అవకాశం వచ్చిందని వార్తలు వస్తున్నాయి. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి.

## బంగార్రాజు పనులు మొదలయ్యాయి

నాగార్జున హీరోగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో వచ్చిన సోగ్గాడే చిన్ని నాయన సినిమా వచ్చి చాలా ఏళ్లు అవుతుంది. అప్పటి నుండి కూడా బంగార్రాజు సినిమాకు సంబంధించిన అప్ డేట్ కోసం అక్కినేని అభిమానులు చెబుతూనే ఉన్నారు. నాగార్జున బంగార్రాజు చేసేందుకు ఒప్పుకున్నాడు. కాని కథ విషయంలో ఒప్పుకోలేదు. దాంతో దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కథ విషయంలో చాలా కాలం పాటు వర్క్ చేశాడు. ఎట్టకేలకు కథను పూర్తి చేసిన కళ్యాణ్ కృష్ణ త్వరలోనే సినిమాను మొదలు పెట్టేందుకు సిద్దం అవుతున్నట్లుగా ఇటీవలే వార్తలు వచ్చాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. సోగ్గాడే చిన్ని నాయనో సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందించారు. సినిమా సక్సెస్ లో పాటలు కీలక పాత్ర పోషించాయి అనడంలో సందేహం లేదు. సంక్రాంతి తర్వాత ఈ సినిమా షూటింగ్ ను మొదలు పెట్టాలని భావిస్తున్నారట. బంగార్రాజు సినిమా షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలుస్తోంది. అనూప్ రూబెన్స్ సంగీతం మరోసారి బంగార్రాజుకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు నాగార్జున హీరోగా ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో సినిమాకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రవీణ్ సత్తారు సినిమా తో పాటు బంగార్రాజు సినిమాను నాగార్జున సమాంతరంగా చేస్తాడని తెలుస్తోంది. ఈ రెండు సినిమాల్లో కనీసం ఒక్కటి అయినా వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.



## సంక్రాంతి బరిలో 'మాస్టర్'..?



తమిళ తలపతి విజయ్ లేటెస్ట్ మూవీ 'మాస్టర్'. ఈ చిత్రం ఎప్పుడో పూర్తయింది. కరోనా నేపథ్యంలో థియేటర్లు మూతపడడంతో ఈ మూవీని హోల్డ్ లో ఉంచింది చిత్ర యూనిట్. సూర్యలాంటి స్టార్ తన సినిమా 'ఆకాశం నీ హద్దురా'ను ఓటీటీలో రిలీజ్ చేసినప్పటికీ.. విజయ్ టీం మాత్రం వెయిట్ చేసింది. ఇప్పుడు థియేటర్లు ఓపెన్ అవుతుండడంతో 'మాస్టర్'ను సంక్రాంతి బరిలో నిలపాలని డిసైడ్ అయినట్టు సమాచారం. తాజాగా.. తమిళనాడు థియేటర్ యజమానుల అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుప్పూర్ సుబ్రమణియన్ మీడియాతో మాట్లాడుతూ.. తలపతి విజయ్ మరియు 'మాస్టర్' బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. సినిమా పూర్తయి దాదాపు పది నెలలు గడిచినా.. ఓట్ట్ లో రిలీజ్ చేయకుండా ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగానే 'మాస్టర్' మూవీ జనవరి 13 న భోగి స్పెషల్గా విడుదల అవుతుందని ఆయన ధృవీకరించారు. ఈ మూవీ తెలుగు హిందీ తమిళ భాషల్లో ఒకేరోజు విడుదల కానుంది. చాలా కాలం తర్వాత వస్తున్న విజయ్ మూవీ కావడంతో తమిళనాడులో భారీ ఓపెనింగ్స్ వస్తాయని చిత్ర యూనిట్ తోపాటు థియేటర్ యజమానులు భావిస్తున్నారు. ఇక తెలుగు ప్రేక్షకులకూ విజయ్ సుపరిచితుడే కావడంతో.. ఇక్కడ కూడా మంచి రెస్పాన్స్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే.. చిత్ర విడుదలపై యూనిట్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన ఇప్పటి వరకూ రాలేదు. ఈ సాయంత్రం మేకర్స్ ఒక ప్రకటన చేయబోతున్నారు. అందులో రిలీజ్ డేట్ పై స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. కాగా.. ఎగ్జిబిటర్లు ఈ సినిమా కోసం 100% ఆక్యుపెన్సీని అనుమతించమని ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. 50 శాతం ఆక్యుపెన్సీతో ఇబ్బందులు వస్తున్నాయని పూర్తిస్థాయి సీట్ కెపాసిటీకి అనుమతించాలని కోరుతున్నట్టు సమాచారం. కానీ.. ఉన్న కరోనా పూర్తిస్థాయిలో తగ్గకుండానే కొత్తగా కరోనా స్ట్రెయిన్ విజృంభిస్తున్న ఈ టైంలో ప్రభుత్వం అనుమతివ్వడం సాధ్యం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా .. తెలుగులో ఇప్పటికే రవి తేజ 'క్రాక్' రామ్ 'రెడ్' బెల్లంకొండ శ్రీనివాస్ 'అల్లుడు అదుర్స్' సినిమాలు పొంగల్ బరిలో నిలిచాయి. ఇక 'మాస్టర్' కూడా వచ్చాడంటే సంక్రాంతి పోరు రచ్చ రచ్చగా ఉంటుంది. మరి ఈ నాలుగు సంక్రాంతి పుంజుల్లో విజేతగా నిలిచేదెవరు? అన్నది చూడాలి.

## మరో ఇంట్రస్టింగ్ వెబ్ సిరీస్ లో పాయల్ ?



కరోనా థియేటర్ల వ్యవస్థను పెద్దగా దెబ్బ తీయలేదు అని మొన్న రిలీజ్ అయిన సాయి తేజ్ సినిమాతో తేలిపోయింది. కరోనా ప్రవాహంలో కూడా థియేటర్లు ఫుల్ అవ్వడం నిజంగా విశేషమే. అయితే డిజిటల్ స్ట్రీమింగ్ యాప్స్ కు మాత్రం ఇంకా డిమాండ్ పెరుగుతూనే ఉంది. లాక్ డౌన్ మొదలైన దగ్గర నుండి ఓటీటీ ప్లాట్ ఫామ్స్ రోజురోజుకూ జనంలోకి చొచ్చుకొని పోయాయి. అందుకే జనం కూడా స్టార్ హీరో సినిమాలు ఓటీటీలోనే రిలీజ్ అవ్వాలని కోరుకుంటున్నారు. పైగా కొత్త కొత్త వెబ్ సిరీస్ లను కూడా కోరుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని వెబ్ సిరీస్ లు జనంలోకి బాగా వెళ్లాయి. అందుకే కొందరు హీరోహీరోయిన్లు కూడా డిజిటల్ ఫిల్మ్స్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో పాయల్ రాజ్ పుత్ ఒక షార్ట్ వెబ్ ఫిల్మ్ చేయబోతుంది. యంగ్ డైరెక్టర్ అవినాష్ కోకాటి చెప్పిన కథ పాయల్ కు బాగా నచ్చిందని.. అందుకే ఆమె వెబ్ ఫిల్మ్ చేయడానికి సన్నద్ధం అవుతుందని తెలుస్తోంది. ఇది ఒక ఎమోషనల్ సిరీస్ అని, మెయిన్ గా పాత్రల మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ కూడా చాలా ఇంట్రస్టింగ్ గా ఉంటాయని తెలుస్తుంది. ఇలాంటి కథాబలం ఉన్న వెబ్ సిరీస్ స్టోరీలో నటిస్తేనే తన ప్రతిభను కనబర్చడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందనే ఉద్దేశ్యంతో పాయల్ ఈ వెబ్ సిరీస్ లో నటించడానికి అంగీకరించిందట.

## ఆఫ్-స్క్రీన్ అందాలతో సెగలు రేపుతున్న సామ్ బేబీ!!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రోజురోజుకి తన డ్రెస్సింగ్ స్టైల్ తో సోషల్ మీడియాలో పెద్ద సునామి సృష్టిస్తోంది. రోజుకో వెరైటీ పోజులో కొత్త కొత్త డ్రెస్సింగ్ స్టైల్స్ తో గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంటుంది. తాజాగా సామ్ కొత్త పోజుతో చూసేవారు నివ్వెరపోయేలా చేసిందంటే నమ్మక తప్పదు. అలా ఉన్నాయి మరి రాను రాను అమ్మడి గ్లామరస్ ఫోటోషూట్స్. హీరో నాగచైతన్యను లవ్ మ్యారేజ్ చేసుకున్నాక కాస్త ఆన్-స్క్రీన్ గ్లామర్ పాత్రలు చేయడం తగ్గించింది. కానీ ఆఫ్-స్క్రీన్ గ్లామర్ ప్రపంచంలో మాత్రం స్వేచ్ఛగా కుర్రకారుకు చెమటలు పట్టే రేంజిలో గ్లామర్ షో చేస్తోంది. సమంతను ఇలాంటి ఫోటోలలో చూస్తే ఎవరైనా నమ్మక మానరు. అంతలా ఆకట్టుకుంటున్నాయి వయ్యారి సోయగాలు. ఇక ఈ పోజు అయితే మరో లెవెల్ అని చెప్పాలి. తాజా ఫోటోలో సామ్.. బ్లాక్ స్లీవ్ లెస్ వి-నెక్ ట్యాంక్ టాప్ తో గ్రే-వైట్ టిన్సెల్ బాటమ్ ధరించి సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బేబీ! మేని మెరుపును రెట్టింపు చేస్తోంది గ్రే-వైట్ టిన్సెల్ బాటమ్. ఈ కొత్త డిజైన్ డ్రెస్ లో సామ్ మరింత అందంగా కనిపిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవలే సామ్ తన హబ్బీ చైతూతో కలిసి మాల్దీవ్స్ లో హాలిడేస్ ట్రిప్ కి వెళ్లొచ్చింది. అలా ట్రిప్ నుండి తిరిగి రాగానే క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఇంకా న్యూ ఇయర్ను స్వాగతించడానికి సమంత చైతూతో కలిసి పెద్ద ప్లానే వేస్తుందని తెలుస్తుంది. ఇక సినిమాల విషయానికి వస్తే సామ్.. విఘ్నేష్ శివన్ నయనతార సినిమాలో నటిస్తోంది. అలాగే ఆహా ఓటిటి ప్లాట్ఫామ్లో సామ్ జామ్ అనే టాక్ షో కూడా నిర్వహిస్తోంది. సామ్ జామ్ ప్రోగ్రాం కోసం 8-10 ఎపిసోడ్లకు సమంత కోటి వరకు తీసుకుంటున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989